అర్బన్ లేఔట్లు.. అంతులేని పాట్లు

కూలిపోతున్న ఇళ్లు

రోడ్డు దుస్థితి ఇదీ..

వైకాపా ప్రభుత్వ హయాంలో జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలంపాడు, వెలగలేరులో జగనన్న కాలనీల పేరుతో 257.60 ఎకరాల్లో అర్బన్ పేదల కోసం లేఅవుట్‌లో రూ.60 కోట్లకు పైగా వెచ్చించినా ఒక్క నిర్మాణమూ పూర్తి కాలేదు. 2024లో వచ్చిన బుడమేరు వరదలకు కట్టిన ఇళ్లు పూర్తిగా మునిగిపోయి, అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా కూలుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్ల మధ్యలో నుంచి వెళ్తున్న కాలువ నీరు బురదలా మారింది. ఇళ్లు ఖాళీగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు చెబుతున్నారు. - ఈనాడు, అమరావతి

తీగలు ఎత్తుకుపోవడంతో బోసిపోతున్న స్తంభాలు

మితిమీరిన వేగం.. మింగుతోంది ప్రాణం

నెత్తురోడుతున్న విజయవాడ బైపాస్...

నెల కిందట గన్నవరం సమీపంలో బీబీ గూడెం దగ్గర ఏలూరు వైపు వేగంగా వెళుతున్న కంటైనర్ టైర్ పంక్చర్ కావటంతో నియంత్రణ కోల్పోయింది. పక్కనే ఆయిల్ ట్యాంకర్ వెళుతుండగా అదే సమయంలో మధ్యలోకి కారు రావటంతో కారు నలిగి తల్లి, నాలుగేళ్ల కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో ఆ వాహనాల ముందు వెళుతున్న ఓ ద్విచక్ర వాహనదారుడు చనిపోయారు.

ఈనాడు - అమరావతి

విజయవాడ బైపాస్‌పై తరచూ జరుగుతున్న ప్రమాదాలు ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. కొత్త రహదారి కావటంతో ప్రయాణికులు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపటం, తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించటమే దుర్ఘటనలకు కారణం అవుతోంది. బైపాస్ అందుబాటులోకి వచ్చినా ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగానే ఉండటంతో భవిష్యత్తులో ప్రమాదాలు జరిగేందుకు వీలుంది.

సమస్య 1
★ ఈ రహదారిలో గంటకు 100 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణించాలి. రహదారి విశాలంగా ఉండటంతో చోదకులు 120-140 కిలోమీటర్ల వేగం మించి వెళుతున్నారు. జంక్షన్లు, టోల్‌ప్లాజాలు, వంతెనలు, కూడళ్ల సమీపంలో కూడా ఆ వేగాన్ని కూడా తగ్గించటం లేదు.

పరిష్కారం: వేగంగా వెళ్లే వాహనాలను హెచ్చరించేందుకు స్పీడ్ డిస్‌ప్లేలు ఏర్పాటు చేయాలి. జంక్షన్లు, టోల్‌ప్లాజాలు, వంతెనలు, కూడళ్ల సమీపంలో నెమ్మదిగా వెళ్లేలా ప్రమాద సూచికలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలి.

సమస్య 2
★ బైపాస్‌పై చాలా ప్రాంతాల్లో రహదారి పక్కనే వాహనాలు ఆపేస్తున్నారు. రాత్రుళ్లు ఆగిన వాహనాలు కనిపించకపోవటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిష్కారం: రాత్రుళ్లు పెట్రోలింగ్ సవ్యంగా జరిగేలా చూడాలి. రహదారి పక్కన వాహనాలు ఆగకుండా లారీ బేల్లోనే ఆగేలా చర్యలు తీసుకోవాలి. రాత్రి వాహనాలను ఆపి డ్రైవర్లకు ముఖం కడిగించి పంపించాలి.

సమస్య 3
★ జక్కంపూడి- అంబాపురం పాములకాలువ వంతెన నిర్మించక పోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అన్నివైపుల నుంచి వాహనాలు అక్కడికి రావటంతో పద్మవ్యూహాన్ని తలపిస్తోంది.

పరిష్కారం: ఇక్కడ వంతెన పూర్తయ్యే వరకు నిరంతరం పోలీసులు ఉండి వాహనాలను మళ్లించాలి. పూర్తి స్థాయిలో లైటింగ్ లేదు వెంటనే ఏర్పాటు చేయాలి. వంతెన అందుబాటులోకి వచ్చే వరకు అన్ని దారుల్లో నియంత్రికలు ఏర్పాటు చేయాలి.

వారం కిందట కర్ణాటక నుంచి ద్రాక్ష లోడ్‌తో వస్తున్న వ్యాన్ డ్రైవర్ నున్న పరిధిలో బుడపాడు దగ్గర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. ప్రమాదంలో డ్రైవర్ అక్కడే మృతిచెందారు.

శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న ఓ కారు జక్కంపూడి-గొల్లపూడి మధ్య ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని, కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న పురోహితుడు, మరోవ్యక్తి మృతి చెందారు.

గత మూడు నెలల్లో పది వరకు ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురికాగా ఐదుగురు చనిపోయారు.

3న జిల్లా బేస్‌బాల్ జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మూలపాడులోని ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 3వ తేదీన ఎన్టీఆర్ జిల్లా సీనియర్ (స్త్రీ, పురుషుల)బేస్‌బాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు బి.మురళి, కార్యదర్శి గోవాడ మాధవరావు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఒరిజనల్ ఆధార్‌కార్డుతో అదే రోజు ఉదయం 9 గంటల్లోపు కళాశాల మైదానంలో కళాశాల వ్యాయామ అధ్యాపకుడు ఉప్పాల శంకర్‌కు రిపోర్టు చేయాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగే 8వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99515 87729 నంబరును సంప్రదించాలన్నారు.

గోకులం.. పాడి ప్రగతికి అందలం

- ఉమ్మడి జిల్లాలో 1,793 మినీ గోకులాలు
- నిర్మాణానికి రూ.35.86 కోట్ల నిధుల మంజూరు

ఈనాడు, అమరావతి

కూటమి ప్రభుత్వం 2026-27 ఆర్థిక ఏడాదికి ఉమ్మడి జిల్లాలో 1,793 మినీ గోకులాలను మంజూరు చేసింది. దీనికి ప్రభుత్వం రూ.35.86 కోట్ల వరకు నిధులు కేటాయించింది. ఇప్పటికే అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మొదలు పెట్టారు. దరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

10 శాతమే..: మినీ గోకులాల నిర్మాణం రైతులు పెంచుతున్న పశువులను బట్టి మూడు రకాల షెడ్లు నిర్మిస్తారు.. ఏ రకం షెడ్డు నిర్మించినా ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుంది. వీటిని ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ నిధుల నుంచి సమకూరుస్తుంది. మిగిలిన 10 శాతం ఖర్చు రైతులు చెల్లించాలి. మొత్తం షెడ్లల్లో చిన్న మండలాలకు 35, పెద్ద మండలాలకు 50 షెడ్ల వరకు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు...

★ రెండు పశువులకు రూ.11.5వేలు, నాలుగు పశువులకు రూ.18.5 వేలు, ఆరు పశువులకు రూ.23 వేలు రైతు వాటా చెల్లిస్తే సరిపోతుంది. ప్రస్తుతం రెండు జిల్లాల్లో అర్హతలను బట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. పశువులు న్నట్లు పశుసంవర్ధక శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం అందజేయాలి. పూర్తి చేసిన దరఖాస్తును ఎంపీడీవోకి సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తర్వాత అధికారులు గ్రామ సభలు పెట్టి అర్హులను ఎంపిక చేస్తారు.

★ పశువులకు మాత్రమే కాకుండా గొర్రెలు, కోళ్లకు సైతం షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. ఎంపికలో చిన్న, సన్నకారు రైతులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నిర్మాణంలో వృథా ఖర్చులు తగ్గించి.. ఆ సొమ్ముతో రెండు సీలింగ్ ఫ్యాన్లు, దోమ తెర కూడా అందించనున్నారు.

ప్రభుత్వ రాయితీతో నిర్మించిన షెడ్డు

షెడ్డు సామర్థ్యం	ఖర్చు(రూ.)	ప్రభుత్వ వాటా	రైతు వాటా
రెండు పశువులు	1,15,000	1,03,500	11,500
నాలుగు "	1,85,000	1,66,500	18,500
ఆరు "	2,30,00	2,07,000	23,000
20 గొర్రెలు	1,30,000	91,000	39,000
50 గొర్రెలు	2,00,000	1,31,000	69,000
100 కోళ్లు	87,000	60,900	26,100
200 కోళ్లు	1,32,000	92,400	39,600

గుట్టుగా మాటేసి.. గుత్తగా దోచేసి..

- తెరవెనుక బేరంతో సరకు అక్రమ రవాణాకు సై
- పన్నుల శాఖలో అక్రమార్కులు చాలా మందే ఉన్నారు

ఈనాడు, అమరావతి

రాష్ట్ర పన్నుల శాఖలో ఎంత దారుణంగా అక్రమాలకు పాల్పడొచ్చనే దానికి.. విజయవాడ డివిజన్ 1, 2, 3 పరిధిలో అడ్డగోలు వైఖరే నిదర్శనం.

పన్నులు చెల్లించకుండా తీసుకొచ్చే సరకును పట్టుకోవడం.. తెరవెనుక బేరం కుదుర్చుకుని వదిలేయడం.. ఏళ్లుగా ఇదేతంతు. అధికారులు, డీలర్ల మధ్యలో కొందరు దళారులు రంగంలోకి దిగారు. అధికారులు వినియోగించే ప్రభుత్వ వాహనాలకు డ్రైవర్లుగా ఉండే కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ దందాలో పాత్రధారులే. ఫలానా అధికారి.. ఏరోజు ఎక్కడ తనిఖీలకు వెళ్తారనే కీలక సమాచారాన్ని అక్రమార్కులకు చేరవేస్తూ.. దొంగ సరకును తప్పిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు రూ.వందల కోట్లలో గండికొట్టి.. భారీగా వీరి జేబుల్లో వేసుకుంటున్నారు.

డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కె.సంధ్య, జీఎస్టీవో బి.మెహర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కె.వి.చలపతిని పూర్తిగా సర్వీసు నుంచి ప్రభుత్వం తాజాగా డిస్మిస్ చేయడంతో అక్రమార్కుల్లో అలజడి మొదలైంది. ఇలాంటివాళ్లు చాలామందే ఉన్నారు. ఆధారాలతో సహా వీళ్లు దొరుకుతున్నా.. నెలల వ్యవధిలోనే తిరిగి ఏదో ఒకచోట కొలువుల్లో చేరిపోతున్నారు. విజయవాడలో కొద్ది కాలం కిందట ఓ వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిన కొండపల్లి శ్రీనివాస్ వంటి అటెండర్ స్థాయి ఉద్యోగులు.. రూ.కోట్లలో కొల్లగొట్టారు. పేరుకే కింది స్థాయి ఉద్యోగులైనా.. వీళ్ల జీవనశైలి చూస్తే కళ్లు చెదిరిపోతాయి. ఏటా విదేశీ పర్యటనలు, రూ.కోట్ల విలువైన లగ్జరీ కార్లతో తిరుగుతూ హల్‌చల్ చేస్తున్నారు. శ్రీనివాస్ ఇంటిలో సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

కార్యాలయాల్లో ఉండాల్సినోళ్లు కూడా..

కొండపల్లి శ్రీనివాస్.. సీటీవో కార్యాలయం అటెండర్. ఇలాంటి సిబ్బంది పని అంతా కార్యాలయంలోనే.. కానీ వీళ్లు పన్నులశాఖలో తాము పెద్ద ఉద్యోగులమని వ్యాపారులను బెదిరించడం, పన్నులు చెల్లించని సరకును తనిఖీలు చేసి పట్టుకోవడం, ఉన్నతాధికారులు తనిఖీలు చేసి వెళ్లాక.. వ్యాపారులతో వీళ్లే డీల్ సెట్ చేయడం.. ఇలా ఒకటికాదు రెండు కాదు.. అక్రమాలకు ఆస్కారం ఉన్న ప్రతి విషయంలోనూ దూరిపోయి.. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. మూడు డివిజన్ల ఉన్నతాధికారులు అందరికీ వీరి వ్యవహారం తెలుసు. అయినా.. ఒక్కరు కూడా పట్టించుకోక పోవడంతో.. వీళ్లకూ వాటాలున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఏమార్గంలో దొంగ సరకొచ్చినా...

విజయవాడలో ఏ మార్గంలో దొంగ సరకు వచ్చినా.. అక్కడ వాలిపోవడం.. యజమానులతో బేరం కుదుర్చుకోవడం చేస్తున్నారు. విజయవాడ నుంచి ప్రతివారం పన్నులు చెల్లించకుండా రూ.కోట్ల విలువైన రాగి, ఇత్తడి, మాంగనీసు తుక్కు యథేచ్ఛగా లారీల్లో తరలిపోతోంది. దిల్లీ, ముంబయి, కోయంబత్తూరు, రాజస్థాన్‌సహా అనేక ప్రాంతాల నుంచి పన్నులు చెల్లించకుండానే.. గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, రాగి, కాపర్ తీగలు భారీగా విజయవాడకు దిగుమతి అవుతున్నాయి.

ఈలప్రోలు-పైడూరుపాడు మధ్య చెరువులో గుర్రపుడెక్క పెరిగిందిలా..

ఆహ్లాదం కాదండోయ్.. నీరందడం లేదు

ఇబ్రహీంపట్నం మండలం రాయనపాడు నుంచి కొండపల్లి వెళ్లే రహదారిలో ఈలప్రోలు-పైడూరుపాడు గ్రామాల మధ్య దాదాపు 250 ఎకరాల్లో ఉన్న ఈ చెరువు ఇలా కనుచూపు మేర గుర్రపుడెక్కతో నిండిపోయింది. చెరువులో కొద్దిపాటి నీరు ఉన్నా దీని కారణంగా అదికూడా ఉపయోగం లేకుండా పోతుంది. ఈ చెరువు ఆయకట్టు కింద వందల ఎకరాల్లో వరిసాగు చేస్తున్న రైతులు పొలాలకు నీరందడం లేదని వాపోతున్నారు. - ఈనాడు, అమరావతి

ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు పనులు వేగవంతం చేయాలి

చర్చిస్తున్న దేవాదాయశాఖ కార్యదర్శి కన్నబాబు, కమిషనర్ రామచంద్రమోహన్, ఈవో

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడి ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు అన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, దుర్గగుడి ఈవో శీనానాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన దుర్గగుడి అభివృద్ధి పనులను సోమవారం పరిశీలించారు. స్థల సేకరణపై కూడా ఆరా తీశారు. క్యూ కాంప్లెక్సును మహామండపం ఎన్నో ఫ్లోరులో కలపాలి అన్నవిషయంపై చెన్నై కన్సల్‌టెంట్స్ తమ సందేహాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కన్సల్‌టెంట్స్‌కు సూచించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా అభివృద్ధి పనులు దసరా నాటికి పూర్తి చేయాలన్నారు. ఇటీవల ప్రారంభించిన కనకదుర్గ అన్నసదనం, ప్రసాదాల పోటును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సీఈ శేఖర్, ఈఈ రమాదేవి, డీఈలు అశోక్, రవీంద్ర, ఏఈ మస్తాన్ పాల్గొన్నారు.

మీ ప్రయాణం ఆలస్యం అవ్వదిక..

డబుల్ లైన్ నిర్మాణంతో రైలు మార్గం సుగమం
డివిజన్‌కు పెరగనున్న ఆదాయం

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

విజయవాడ నుంచి గుడివాడ మార్గంలోని బ్రాంచి లైన్‌లో ప్రయాణించాలంటే అష్టకష్టాలూ పడాల్సి వచ్చేది. రైలు ఎప్పుడు వెళ్తుందో ఏ సమయానికి గమ్యస్థానం చేరుకుంటామో తెలియని పరిస్థితి నెలకొనేది. సింగిల్ లైన్ కావడంతో ఎదురుగా మరో రైలు వస్తుంటే ఎక్కడపడితే అక్కడ నిలిపేసేవారు. సమయానికి విజయవాడ చేరుకున్నా రాత్రివేళల్లో ఔటర్లలో రైళ్లు నిలిపేసేవారు. ఎంఈఎంయూ రైళ్లలో మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

సమయానికి గమ్యస్థానం..

విజయవాడ నుంచి గుడివాడ, మచిలీపట్నం, నర్సాపురం తదితర ప్రాంతాలకు వెళ్లే వారి అవస్థలు వర్ణనాతీతం. విజయవాడ నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రోజూ పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించేవారు. విజయవాడ నుంచి గుడివాడకు ఎక్స్‌ప్రెస్ రైళ్లు గంటన్నర, పాసింజరు రైళ్లు గమ్యస్థానం చేరుకోవడానికి దాదాపు మూడు గంటలకుపైగా సమయం పట్టేది. అయితే తాజాగా ఈ పరిస్థితి పూర్తిగా మారింది. ఇప్పటి వరకు సింగిల్ లైన్ ఉండగా ఎట్టకేలకు రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన డబుల్ లైన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం బ్రాంచి లైన్‌లో సాఫీగా ప్రయాణం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఎంఈఎంయూ రైళ్లు గంట వ్యవధిలో, ఎక్స్‌ప్రెస్ రైళ్లు 45 నిముషాల నుంచి గంట సమయంలోనే గమ్యస్థానం చేరుకుంటున్నాయి. మార్గం మధ్యలో ఎక్కువగా నిలపడం లేదు.

విజయవాడ, గుడివాడ బ్రాంచి లైన్

కోచింగ్ టెర్మినళ్ల ద్వారా అదనపు రాబడి..

డబుల్ లైన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో బ్రాంచి లైన్ పరిధిలోని ప్రధాన రైల్వేస్టేషన్లలో అదనంగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా సరకు రవాణాకు అదనపు రైళ్లను నడిపి ఆదాయాన్ని పెంపొందించేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందు కోసం ఇప్పటికే రూ. కోట్లు ఖర్చు చేశారు. బ్రాంచి లైన్‌లో గుడివాడ, మచిలీపట్నం, నరసాపురం, భీమవరం, నిడదవోలు రైల్వేస్టేషన్లను పెంచనున్నారు. డివిజన్ ఆదాయం మరింతే పెరిగే అవకాశం ఉంది.

గంటలోపే చేరుకుంటున్నాం

- వెంకటేశ్వరరావు, ఉద్యోగి, విజయవాడ

గతంలో గుడివాడ వెళ్లాలంటే మూడు గంటలకుపైగా సమయం పట్టేది. ఎప్పుడు చేరుకుంటామో తెలిసేది కాదు. ఎక్కడ పడితే అక్కడ రైళ్లు నిలిపేవారు. గంటల కొద్దీ ఆపడంతో ఆందోళన చేసిన రోజులూ ఉన్నాయి. ఇప్పుడు సమయానికే చేరుకుంటున్నాం.

టికెట్ రిజర్వ్ చేసుకుంటే ఇంటి వద్దకే బస్సు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ టికెట్ రిజర్వేషన్ చేసుకుంటే ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సును పంపించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ప్రజారవాణాధికారిణి వి. నీలిమ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సదుపాయం విజయవాడ నగర ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ప్రస్తుతానికి విజయవాడ- హైదరాబాద్ మార్గంలో ప్రయోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు కనీసం ఆరుగురు అంతకన్నా ఎక్కువ మంది ఉన్నా అంతర్జాలం, ఆర్టీసీ కౌంటర్ల ద్వారా టికెట్ రిజర్వ్ చేసుకున్నవారికి, చేసుకోదలచిన వారికి ఈ అవకాశం కల్పించామన్నారు. ఈ సదుపాయం కావాలనుకున్న ప్రయాణికులు వారు ఎక్కాల్సిన ప్రదేశం నుంచి బస్టాండ్‌కు ఎంత దూరం ఉంటుందో అంత టికెట్ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సదుపాయం వినియోగించుకోవాలంటే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ప్రయాణికులు ఎక్కవలసిన బస్సు సమయానికి కనీసం నాలుగు గంటల ముందు 73828 25450, 99592 25450 చరవాణి నంబర్లలో సంప్రదించాలన్నారు.

హైకోర్టు బస్సు రూటు మార్పు.. విజయవాడ పీఎన్‌బీఎస్ నుంచి ఏపీ హైకోర్టుకు ఉదయం 9.10 ని॥లకు బయలుదేరు బస్సు సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సీఆర్‌డీఏ మీదుగా ఏపీ హైకోర్టుకు వెళ్లే విధంగా మార్పు చేశామని, ఉదయం 9.25 ని॥లకు ఉండవల్లి సెంటర్ నుంచి వయా పెనుమాక, మందడం మీదుగా ఏపీ హైకోర్టుకు వెళ్లే విధంగా అదనపు ట్రిప్‌ను సోమవారం నుంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆదుకుంటున్న పట్టిసీమ

33.66 టీఎంసీల సాగునీరు వినియోగం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ ఖరీఫ్ సీజనులో (2026-27) కృష్ణా డెల్టాలో ఇప్పటి వరకు మొత్తం 33.66 టీఎంసీల సాగునీటిని వినియోగించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 24, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 9.66 టీఎంసీల నీటిని సాగు అవసరాలకు మళ్లించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పరిస్థితులు ఆశాజనకంగా లేవు. ఆ క్రమంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం కృష్ణా డెల్టా రైతులను ఆదుకుంటోంది. 2015 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 475.06 టీఎంసీల గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు వచ్చాయి.

కాలువలకు నీటి విడుదల తగ్గింపు

కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు సోమవారం నీటి విడుదల తగ్గించారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి మొత్తం 7,725 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 4,219, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులను ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్ కాలువకు 1,609, ఏలూరు కాలువకు 1,204, కేఈబీ కాలువకు 702, బందరు కాలువకు 704 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. సాయంత్రం 6 గంటలకు బ్యారేజీ వద్ద పూర్తి స్థాయిలో 12 అడుగుల నీటి మట్టం ఉంది.

2న ఎంఎస్ఎంఈ కార్యశాల

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పోటీతత్వాన్ని పెంచేందుకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. అందులో భాగంగా సెప్టెంబరు రెండో తేదీన విజయవాడలో భారీ ఎత్తున ఎంఎస్ఎంఈ గ్రోత్ కార్యశాల నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానంగా జిల్లా ఉందన్నారు. పారిశ్రామికవేత్తలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ల్యాండ్ బ్యాంకుపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల పురోగతిని అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ ఏడాది మే 26 నుంచి ఆగస్టు 29వ తేదీ వరకు సింగిల్ డెస్కు పోర్టల్ ద్వారా శాఖల వారీగా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 258 దరఖాస్తులు రాగా, వాటిలో 226 ఆమోదం పొందాయని వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ.. మిగతా దరఖాస్తులను కూడా గడువులోగా పరిష్కరించాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎం.మధు, ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జీ, ప్రతినిధులు వి.మురళీకృష్ణ (ఫాఫ్సియా), కనకదుర్గ (అలెప్), ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌వర్డ్ ఉందనుకుంటే.. పైసలు పోయినట్టే

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

'చరవాణి పోతే... దానికి లాక్ ఉంది. పాస్‌వర్డ్ ఉంటేనే ఎవరైనా తెరవగలరు' అని ధీమాగా ఉన్నారా?.. అదే వద్దని హెచ్చరిస్తున్నారు మన ఖాకీ బాబు, సైబర్ చిట్టి. చరవాణి పోయిన మొదటి 15 నిమిషాలు చాలా కీలకమని హెచ్చరిస్తున్నారు. అందులోని యూపీఐ, బ్యాంకు ఖాతాల వివరాలతో డబ్బులు పోకుండా చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు. చరవాణి దొంగ చేతిలో ఉన్నప్పుడు వచ్చే ఎస్ఎంఎస్‌లు, నోటిఫికేషన్లు, ఓటీపీలు దుర్వినియోగం అవుతాయని సూచిస్తున్నారు.

సెల్‌లో రీల్స్ చూస్తుండగా..

సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తున్న ఎన్టీఆర్ జిల్లా ఖాకీ స్టూడియో తాజాగా మోటు, పట్లు పాత్రలను తెరపైకి తెచ్చింది. చరవాణి పోతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రయోజనమో వారితో చెప్పించింది. రోడ్డుపై నిలబడి మోటు తన చరవాణిలో రీల్స్ చూస్తూ వెళుతుంటే.. దొంగ దానిని గుంజుకుపోతాడు. తరువాత మోటు తన స్నేహితుడు పట్లుకు ఫోన్ పోయిందని చెప్పుకొంటాడు.

చరవాణి పోయిన మొదటి 15 నిమిషాలే కీలకం

పోలీస్ కేసు పెడదామని పట్లు చెబితే.. భయం లేదని తన చరవాణికి లాక్ ఉందని చెబుతాడు. సమోసా తిని తీరిగ్గా స్టేషన్‌కు వెళ్లి కేసు పెడదామని మోటో అనగానే.. ఖాకీ బాబు, సైబర్ చిట్టి వస్తారు. చరవాణి పోయిన తరువాత మొదటి 15 నిమిషాలు కీలకమని చెప్పి జాగ్రత్తలు వివరిస్తారు.

ఇలా చేయండి..

- చరవాణి పోగానే ముందుగా సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ బ్లాక్ చేయించాలి. తరువాత బ్యాంకు ఖాతాలు, యూపీఐ వంటి ఆర్థిక సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలి. వాటి పాస్‌వర్డ్‌లను మార్చాలి.
- చరవాణి ఐఎంఐఈ నంబరును బ్లాక్ చేయాలని సీఈఐఆర్ పోర్టల్‌లో రిక్వస్ట్ పెట్టాలి. అవన్నీ ఎందుకు?.. పోలీసులకు ఫిర్యాదు చేద్దామని మోటు అంటే.. ముందుగా సిమ్ బ్లాక్ చేసి ఆర్థిక లావాదేవీలను సురక్షితం చేసుకుంటే మేలని ఖాకీబాబు, సైబర్‌చిట్టి సూచిస్తారు.

MARUTI SUZUKI ARENA ADARSHA
WANTED
Requirement: Cashiers - 5
Accessories Fitters - 5, EDP - 5
Qualification: Degree B.Com., MS-Office & Tally with 1 yr. Experience
Work Location: Gudavalli, Vijayawada. Contact: 9133307716
Interview & Venue
ADARSHA AUTOMOTIVES PRIVATE LIMITED
Door No. 15-58/1, Beside Andhra Hospital, Gollapudi Village, VIJAYAWADA RURAL Mandal, NTR District, Pincode-521225
Note: You can come directly for Interview with your Resume

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

పసితనం.. ప్రతిభ ఘనం

9 ఏళ్ల ప్రాయంలోనే గ్లోబల్ పురస్కారానికి ఎంపిక

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 9 ఏళ్ల వయసులో చిన్నారులు ఏం చేస్తారు.. కార్టూన్లు చూస్తూ.. ఆడుకుంటూ.. అమ్మ ముద్దు ముచ్చట్లతో తిరుగుతుంటారు. విజయవాడకు చెందిన డొలిక నాగసాయి అనే బాలిక మాత్రం పసితనంలోనే ప్రతిభ చాటుతోంది. నృత్యం, మోడలింగ్ రంగాల్లో బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తోంది. అనతి కాలంలో ప్రదర్శించిన విశేష నైపుణ్యాలను గుర్తిస్తూ తాజాగా గ్లోబల్ ఇన్స్పిరేషన్ పురస్కారం వరించింది. సెప్టెంబర్ 9న మలేషియాలోని కౌలాలంపూర్‌లో అవార్డు ప్రదానం చేయనున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్, మలేషియాలోని తెలుగు ఎక్స్‌పేట్స్ అసోసియేషన్ సంయుక్తంగా గ్లోబల్ ఇన్స్పిరేషన్-2026 అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో ఆర్ట్స్, కల్చరల్ విభాగంలో నాగసాయి ఎంపికయ్యారు.

అవార్డులతో నాగసాయి

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం: ఈ చిన్నారి కానూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు నాగరాజు, భువని ఇద్దరు ఉద్యోగులే. వారి ప్రోత్సాహంతో చిన్నారి కూచిపూడి నృత్యంలో, మోడలింగ్‌లో ప్రతిభ చూపిస్తోంది. గతేడాది ప్యాషన్ వీక్ పోటీల్లో జూనియర్ మోడల్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సాధించింది. ఈ విజయంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ చోటు దక్కింది.. ఇప్పటికే ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా, స్టేట్ ఐకాన్ వంటి అనేక అవార్డులు, రికార్డులు సొంతం చేసుకుంది.

నిఘా పసిగట్టి.. దొంగల పనిపట్టి..

'ఆర్టీజీఎస్ సీసీ టీవీ 360'తో వాహనచోరులు ఆటకట్టు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

● తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగ బుల్లెట్ బండి వేసుకుపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు 'ఆర్టీజీఎస్ సీసీటీవీ 360'లో వాహనం ఫొటో పెట్టారు. వాహనం రాజమహేంద్రవరం వైపు వెళుతుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

● గుంటూరులో ఏప్రిల్ 12న ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఆ వాహనం విశాఖపట్నంలో తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడికి వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

● చోరీ వాహనాలను దొంగలు తీసుకుపోతే రెడ్ హ్యాండెడ్‌గా ఎలా పట్టుకుంటున్నారని ఆశ్చర్యపోతున్నారా? 'ఆర్టీజీఎస్ సీసీటీవీ 360' ద్వారా పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కెమెరాల ఏర్పాటు

● విజయవాడ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నంబరు ప్లేట్లు, ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ (ఎఫ్ఆర్ఎస్)తో పని చేసే కెమెరాలున్నాయి. ● చోరీ జరిగిన వెంటనే పోలీసులు ఆ వాహనం నంబరు, దర్యాప్తు అధికారి ఫోన్ నంబరు ఆర్టీజీఎస్‌కు పంపిస్తారు. వెంటనే సిబ్బంది నంబరు ప్లేట్ ఆధారంగా నిఘా పెడతారు. ● రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలన్నీ ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై ఉంటాయి. చోరీకి గురైన వాహనం సీసీ కెమెరాల పరిధిలోకి రాగానే వెంటనే ఎలర్ట్ మెసేజ్ వస్తుంది. దర్యాప్తు అధికారికి కూడా సమాచారం చేరుతుంది. ● తరువాత ఆర్టీజీఎస్ నుంచి సీసీ కెమెరా ద్వారా వాహనం కదలికలపై నిఘా పెడతారు. ఆ మార్గంలో పోలీసులను ఎలర్ట్ చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంటారు.

సీసీ కెమెరాల్లో గమనిస్తున్న సిబ్బంది

ద్విచక్రవాహనాలు దొరికాయి..

● తిరువూరులో పోయిన వాహనాన్ని రాజమహేంద్రవరం వద్ద ఇలాగే స్వాధీనం చేసుకున్నారు. ● రామవరప్పాడు వద్ద గోకవలస సాంబశివరావు ఓ హోటల్ వద్ద తన ద్విచక్రవాహనం నిలిపారు. అది చోరీకి గురైంది. పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వాహనం విశాఖలో ఉండగా పోలీసులు గుర్తించి తీసుకొచ్చారు. ● 10 రోజుల కిందట బార్ వద్ద చోరీకి గురైన వాహనం ఒక మెకానిక్ వద్ద ఉండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రాష్ట్రవ్యాప్త నిఘాతో పోలీసులు వాహనచోరుల ఆట కట్టిస్తున్నారు.

జేసీకి ఉద్యమ కార్యాచరణ నోటీసు అందజేత

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని ఏపీ ఐకాస అమరావతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం 29 ప్రధాన డిమాండ్లతో కూడిన ఉద్యమ కార్యాచరణ నోటీసు/వినతి పత్రాన్ని జేసీ ఎస్. ఇలక్కియాకు అందజేశారు. ఐకాస జిల్లా అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వై. ఎస్. రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పీఆర్సీని నియమించాలని, మధ్యంతర భృతిని (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యాచరణను జేసీకి రామకృష్ణ వివరించారు. సెప్టెంబరు ఒకటి నుంచి నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కానున్నట్లు తెలిపారు. 3, 5 తేదీల్లో భోజన విరామ సమయంలో ప్రదర్శనలు ఉంటాయన్నారు. 15 నుంచి 'వర్క్ టు రూల్' పాటించనున్నట్లు పేర్కొన్నారు. ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పారె లక్ష్మి, ప్రచార కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు, పౌరుగు సేవల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంపత్, డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగుల సంఘ నాయకుడు శ్యామ్, స్వర్ణ/గ్రామ వార్డు ఉద్యోగుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి స్టాలిన్ చక్రవర్తి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కె. ఎస్. హనుమంతరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలో ఏపీ ఐకాస అమరావతి నాయకులు

ఇళ్ల కోసం సీపీఎం నాయకుల పోరుబాట

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇళ్ల కోసం సీపీఎం నాయకులు సోమవారం చేపట్టిన పోరుబాట కలెక్టరేట్ వద్ద కాసేపు ఉద్రిక్తతకు దారి తీసింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సి. హెచ్. బాబూరావు, ఆ పార్టీ శ్రేణులు కలెక్టరేట్ గేటు ఎక్కి నిరసన తెలిపారు. తర్వాత పోలీసులు గేటు తెరవడంతో లోనికి దూసుకు వచ్చారు. ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్లు పంపిణీ చేయాలని, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇప్పటికే ఉన్న గృహాలకు పట్టాలు మంజూరు చేయాలని, రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 15వ తేదీలోగా అధికారులు స్పందించకుంటే ఖాళీ ఇళ్లను స్వాధీనం చేసుకుంటామని, గృహ ప్రవేశాలు చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నగరంలోని డిస్నీ ల్యాండ్, చెత్త ఫ్యాక్టరీ తదితర స్థలాలను పేదలకు నివేశన స్థలాలుగా ఇవ్వాలని అన్నారు. ఖాళీ భూముల్లో జెండాలు పాతి, భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. పేదల కోసం నిర్మించిన ఇళ్లను అధికార పార్టీ నాయకులు పంచుకుని, విక్రయించుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం జేసీ ఎస్. ఇలక్కియాకు వినతి పత్రం సమర్పించారు. నాయకులు బోయి సత్యబాబు, బి. రమణరావు, పి. కృష్ణ, కె. దుర్గారావు, ఇ. వి. నారాయణరావు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ గేటు ఎక్కిన సీపీఎం నాయకులు, కార్యకర్తలు

నిరసన తెలుపుతున్న బాబూరావు, కాశీనాథ్, సత్యబాబు తదితరులు

పెరిగిన మోసం కేసులు

సెంచరీకి చేరువలో ఫిర్యాదులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు బాధితులు బారులు తీరుతున్నారు. సోమవారం మొత్తం 98 మంది బాధితులు తమ సమస్యలను విన్నవించుకోగా.. వాటిలో మోసాల బారిన పడిన వారు 22 మంది ఉన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బాధితులు డీసీపీ ఉదయరాణి, ఏసీపీ వెంకటేశ్వరరావులకు తమ సమస్యలను వివరించారు. వాటిలో భూ/ఆస్తి వివాదాలు 41 ఉండగా.. కుటుంబ కలహాలపై 5, మహిళా సంబంధ నేరాలపై 5, కొట్లాటలపై 4, దొంగతనాలపై 4, ఇతర సమస్యలు 17 వచ్చాయి. వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పంపి సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

మహిళ సమస్య వింటున్న డీసీపీ ఉదయరాణి

రెడ్డిగూడెంలో 5.2 మి.మీ. వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెండు రోజుల విరామం తర్వాత జిల్లాలోని పలు మండలాల్లో వర్షం కురిసింది. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు నమోదైన వివరాలు ఇవీ.. రెడ్డిగూడెం 5.2 మి. మీ., విస్సన్నపేట 4.8, గంపలగూడెం 3.6, ఎ. కొండూరు 3.4, వత్సవాయి 3, విజయవాడ గ్రామీణ 2.6, తిరువూరు 2.4, విజయవాడ సెంట్రల్, పశ్చిమ 1.6, విజయవాడ పటమటలో 0.6 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

పీజీఆర్ఎస్‌లో రెవెన్యూ వినతులే ఎక్కువ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టర్ జి. లక్ష్మీశ నేతృత్వంలో నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 161 వినతి పత్రాలు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అధికంగా రెవెన్యూ శాఖకు 46 అర్జీలు వచ్చాయని వివరించారు. పోలీస్ శాఖకు 23, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 23, పంచాయతీ రాజ్ శాఖకు 10, మిగతావి వివిధ శాఖలకు వచ్చినట్లు పేర్కొన్నారు. అర్జీల్లోని సమస్యలకు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జేసీ ఎస్. ఇలక్కియా, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారిణి జి. జ్యోతి, వీఎంసీ అదనపు కమిషనర్ ఎ. రవీంద్రరావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

దసరా ఉత్సవాల వేళ.. దుర్గగుడిలో అంతర్గత బదిలీలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: రానున్న దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని దుర్గగుడి ఏఈవోలు, సూపరింటెండెంట్లను అంతర్గతంగా బదిలీ చేస్తూ ఈవో శీనానాయక్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ రంగారావుకు సీవీరెడ్డి ఛారిటీస్, లీగల్, ల్యాండ్స్, ఆర్టీఐ యాక్టు ఫైల్స్, సెక్యూరిటీ సూపర్ విజన్ బాధ్యతలను అప్పగించారు. ఏఈవోలు తిరుమలేశ్వరరావుకు అన్నదానం ట్రస్టు అకౌంట్స్, ఐటీ, జీఎస్టీ రిటర్న్స్, చంద్రశేఖర్‌కు కేశఖండనశాల, సత్రాలు, దుర్గాఘాట్, హారతులు, వేదపాఠశాల, శానిటేషన్ పర్యవేక్షణ విధులు సుధారాణికి ప్రసాదాల తయారీ, స్టేషనరీ, ఆడిట్, డిస్పాచ్, విధులు కేటాయించారు. రమేష్‌బాబుకు ప్రధాన ఆలయం, ఉపాలయాలు, ట్రస్టు బోర్డు, ఎస్టాబ్లిష్‌మెంట్, లీగల్ విషయాలు, గంగాధర్‌కు పండగలు, పూజలు, కనకదుర్గ ప్రభ, పీఆర్వో, హిందూధర్మ ప్రచారం, ఐటీ పర్యవేక్షణ బాధ్యతలు, ప్రసన్నకు ల్యాండ్స్, లీజులు, లైసెన్సులు, సెంట్రల్ స్టోర్సు, చీరల విభాగ బాధ్యతలు అప్పగించారు.

సూపరింటెండెంట్లకు స్థానచలనం.. ● సూపరింటెండెంట్లు హేమదుర్గాంబకు పండగలు, పూజలు, ధర్మప్రసాదం, ప్రచార రథం, ఆడిట్, సేవల రిజిస్ట్రేషన్ ● సత్యనారాయణకు ప్రొటోకాల్, డోనార్‌సెల్, చందు శ్రీనివాసరావుకు ప్రొటోకాల్, డోనార్ సెల్, కౌంటర్స్ పర్యవేక్షణ ● సూర్యనారాయణమూర్తికి దత్త దేవాలయాలు, వేదపాఠశాల, హరికృష్ణకు స్టేషనరీ, కనకదుర్గప్రభ ● నాగేశ్వరరావుకు మెయిన్‌టెంపుల్, ఉపాలయాల పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించారు. ● సూపరింటెండెంట్లు సునీతకు ప్రసాదాల తయారీ ● కల్యాణికి ప్రొవిజన్ స్టోర్సు, అకౌంట్స్ ● నరసింహరాజుకు ఎస్టాబ్లిష్‌మెంట్, లీగల్ సర్వీసెస్, శానిటేషన్ ఫైల్స్ ● కొర్రెల శ్రీనివాసరావుకు మెయిన్‌టెంపుల్, ఉపాలయాలు ● కిషోర్‌బాబుకు అన్నదానం ట్రస్టు, ఫస్ట్‌ఎయిడ్ సెంటరు ● ఎం. శ్రీనివాసరావుకు డిప్యుటేషన్ విధులు ● ఎల్. శ్రీనివాసరావుకు మెయిన్ టెంపుల్, ఉపాలయాలు ● సతీష్‌కు కేశఖండనశాల, పారిశుద్ధ్యం దుర్గాఘాట్, ఫెర్రీఘాట్ ● భాగ్యజ్యోతికి లీజులు, లీగల్, ఆర్టీఐ యాక్టు బాధ్యతలను అప్పగించారు.

HCG The Specialist in Cancer Care
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంటక కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా. వి.ఎస్.ఎన్. రావు DCP, DMRT, MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీ విజేత విశాఖ

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : మైలవరం మండల కేంద్రంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ఆట స్థలంలో రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల ఫుట్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామీణ స్థాయి ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఏపీ ఎఫ్ఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఉత్సాహంగా సాగిన ఫైనల్లో విశాఖపట్నం 2-1తో తిరుపతిపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో విజయనగరం 4-2తో ఈస్ట్ గోదావరిపై గెలిచింది. లీగ్ పద్ధతిలో జరిగిన పోటీల్లో 25 జిల్లాల నుంచి జట్లు పాల్గొనగా విశాఖపట్నం, తిరుపతి, విజయనగరం జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. పోటీలు విజయవంతం కావడానికి సహకారం అందించిన రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్, లకిరెడ్డి బాలిరెడ్డి విద్యా సంస్థలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఫుట్‌బాల్ అసోసియేషన్ల అధ్యక్షులను శ్రీధర్ అభినందించారు.

విశాఖపట్నం జట్టుతో కోటగిరి శ్రీధర్ తదితరులు

బాలికకు గర్భం యువకుడిపై పోక్సో కేసు

విజయవాడ నేరవార్తలు: తెలంగాణ రాష్ట్రం కోదాడ పట్టణానికి చెందిన పదో తరగతి బాలిక గర్భిణి అయిన ఘటనపై విజయవాడ గవర్నర్‌పేట పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాలికను వైద్యం నిమిత్తం కుటుంబ సభ్యులు సోమవారం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఆమె వయస్సు 15 సంవత్సరాలు, ఐదో నెల గర్భిణి కావడంతో ఆసుపత్రి సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని బాలిక కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఆమెకు పరిచయమైన యువకుడే దీనికి కారణమని పోలీసులు గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు చెప్పలేకపోవడంతో. . వారిచ్చిన సమాచారం మేరకు పోక్సో సెక్షన్ కింద జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోదాడ బదిలీ చేశారు.

సుమ కస్టడీ పిటిషన్ నేటికి వాయిదా

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మాషా అల్లా ట్రక్‌బ్బర్ మోసం కేసులో 5వ నిందితురాలైన సుమ కస్టడీ పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అంకుశం రాజా భార్య సుమపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం సుమను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సత్యనారాయణపురం పోలీసులు రెండో అదనపు జిల్లా జడ్జి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సమ తరఫు న్యాయవాదులు సోమవారం కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంది. అయితే ఆమె తరఫున న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయకపోవడంతో దీనిపై ఉత్తర్వుల నిమిత్తం మంగళవారానికి న్యాయాధికారి వాయిదా వేశారు.

సాయికృష్ణ కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో నిందితుల రిమాండ్‌ను సెప్టెంబరు 11 వరకు పొడిగించారు. ఈ కేసులో నిందితులు సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, సాంబయ్య, నాని, కానిస్టేబుల్ బాబూరావుల రిమాండ్ సోమవారంతో ముగిసింది. దీంతో నిందితులను వర్చువల్‌గా 2వ ఏజేఎంఎఫ్‌సీ కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం రిమాండ్‌ను సెప్టెంబరు 11 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

2, 3న బస్సులు అందుబాటులో ఉండవు

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: ఈనెల 2, 3 వ తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా ప్రయాణికులకు కొన్ని మార్గాల్లో బస్సులు తగ్గిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి వి. నీలిమ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం పాయకరావుపేటలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పోలవరం ఎడమ ప్రధాన కాలువకు జలహారతి కార్యక్రమం జరుగుతున్న కారణంగా ఏపీఎస్ ఆర్టీసీ 1000 బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి 100 బస్సులు పాయకరావుపేటకు నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు 2, 3 తేదీల్లో తమ ప్రయాణాలను ముందుగా ప్రణాళిక చేసుకుని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ముద్ర రుణం ఇస్తామని మహిళకు టోకరా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ముద్ర రుణం ఇస్తామంటూ మహిళకు టోకరా వేసిన ఘటనపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెనుగ్రంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన మహిళకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త కూరగాయల వ్యాపారి. ఆయనకు కొద్ది రోజుల క్రితం గుండె పోటు రాగా.. రూ. 15లక్షల వరకు అప్పు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు ఫోన్ చేసి తన పేరు మార్తల రాజీవ్‌రెడ్డి అని, తాను ప్రధానమంత్రి జన్‌ధన్ ముద్ర యోజనలో పని చేస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. రూ. 40 లక్షల ముద్ర రుణానికి ఎంపికయ్యారని చెప్పడంతో.. ఆమె అతని మాటలు నమ్మారు. ఆధార్‌కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా, మెయిల్ వివరాలు పంపారు. ఆ తరువాత ఆమెకు రుణం మంజూరైనట్లు నకిలీ పత్రాలు పంపించారు.

● రుణం ప్రాసెస్ చేయాలంటే ముందుగా టీడీఎస్ చెల్లించాలనడంతో డబ్బులు కట్టారు. తరువాత సీపీఎస్, ఎన్‌ఓసీ.. తదితర పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేశారు. ఏప్రిల్ 25 నుంచి జూన్ 8 వరకు మొత్తం రూ. 5,75,731 చెల్లించారు. ఇంకా డబ్బులు అడుగుతుండగా.. తాను కట్టిన డబ్బులైనా ఇవ్వాలని, లేదంటే రుణమైనా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేయడంతో వారు ఫోన్లన్నీ ఆపేశారు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన మహిళ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ప్రకటన

మా క్లయింటైన ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల గ్రామం మరియు మండలం కాపురస్తుడు (స్వర్గీయ) అప్పారావు గుదే గారి కుమారుడు శ్రీ సూర్యనారాయణ గుదే గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. మా క్లయింట్, ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామం, డోర్ నెం: 10-8/6రు కాపురస్తులు అయిన నిమ్మగడ్డ శ్రీనివాసరావు గారి కుమారుడు నిమ్మగడ్డ ప్రేమ్‌చంద్ గారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో ఉన్న వెల్లంకి గ్రామం తాలూకు రీ. సర్వే నెం. 308/1B లో దాఖలా య. 9.33 సెంట్లు గల షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని క్రయమును ఖరారుపరచుకొన్న దరిమిలా పూర్తి క్రయ ధనాన్ని నిమ్మగడ్డ ప్రేమ్‌చంద్ గారికి ముట్టచెప్పి వారి నుండి క్రమమైన క్రయ దస్తావేజును పొందబోవుచున్నారు. కావున సదరు క్రయముపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, షెడ్యూలు దాఖలా ఆస్తిపై కోర్టు జప్తులు గానీ, చెల్లదగు క్లయిములు గానీ, ఆస్తి తగాదాలు గానీ, తనఖా బాకీలు గానీ, హక్కు భుక్తం గానీ, ఛార్జ్ గానీ, బాండు/పూచీకత్తు గానీ, లీజు గానీ, లైసెన్స్ గానీ, అమ్మకపు ఒప్పందం గానీ, మరి ఏ ఇతర ఆక్షేపణలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 దినములలోగా ఈ క్రింద తెలియజేయబడు చిరునామాదారునకు లిఖిత పూర్వకముగా దానికి సంబంధించిన ఆధార పత్రాలతో సహా రిజిస్టరు పోస్టు తిరుగు రశీదుతో సహా ద్వారా తెలియజేయవలెను. ఆ విధంగా గడువు తేదీ లోపున ఏ విధమైన అభ్యంతరములు రానియెడల షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వివాదరహిత ఆస్తిగా భావించి మా క్లయింటు క్రమమైన క్రయ దస్తావేజును వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొనగలరు. ఆ తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములైననూ మా క్లయింట్‌పై చెల్లుబాటు కావని /బాధ్యత కలిగించవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్.టి.ఆర్. జిల్లా, శ్రీ కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, వీరులపాడు మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీ పరిధిలోని, వెల్లంకి గ్రామం తాలూకు రీ.సర్వే నెం. 308/1B లో దాఖలా య. 9.33 సెంట్లు, స్థిరాస్తి శేరి మెరక భూమికి **హద్దులు: తూర్పు:** డొంక, **దక్షిణం :** తోటకూర రామచంద్రరావు గారి భూమి, **పడమర:** కోగంటి పూర్ణచంద్రరావు గారి భూమి, **ఉత్తరం:** వెల్లంకి-జుజ్జూరు ఆర్ & బి రోడ్డు. పై హద్దుల మధ్య ఉన్న య. 9.33 సెంట్లు విస్తీర్ణం గల స్థిరాస్తి శేరి మెరక భూమికి సంబంధించి నిమ్మగడ్డ ప్రేమ్‌చంద్ గారికి చెందిన సమస్త ఈజ్‌మెంటరీ హక్కులతో (మార్గ హక్కులు మరియు ఇతర అనుబంధ హక్కులతో) సహా.

దుర్గంపూడి వేణుగోపాల్ రెడ్డి, పందిరి సుధారాణి,
దుర్గంపూడి గుణ శేఖర్ రెడ్డి, దేవిశ్రీ దుర్గంపూడి, న్యాయవాదులు
ఉండవల్లి, డి. నెం: 17-3-642/1, లాయర్స్ బిల్డింగ్, ఎస్.బి.ఐ. బ్యాంక్ ఎదురుగా ఉన్న వీధి,
తేది: 01-09-2026 ఉండవల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522 501.

ప్రకటన

నా క్లయింట్లు, శ్రీ నీలి కృష్ణ యశ్వంత్, తండ్రి: శ్యామ్ సుందర్‌శర్మ మరియు శ్రీమతి నీలి మణిరేఖ, భర్త కృష్ణ యశ్వంత్, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

నా క్లయింట్లు, ఈ దిగువ ఉదహరించిన 1, 2 ప్రతులుగాగల షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని సదరు స్థిరాస్తి యజమానురాలైన శ్రీమతి బుడ్డి ప్రియాంక, భర్త సోమేశ్వరరావు, విజయవాడ వాస్తవ్యుల నుండి క్రయం పొందుటకు నిశ్చయించుకొని వారితో విక్రయ ఖరారును చేసుకొనుటకు సంసిద్ధులైయున్నారు. 1వ ప్రతిగాగల స్థిరాస్తిని శ్రీ కిలారు ఉమామహేశ్వరరావు, తండ్రి వెంకట సత్యవర ప్రసాదరావు ది.17-09-1979న క్రయ దస్తావేజు నెం.6261/1979, సబ్ రిజిస్ట్రీ, విజయవాడగా శ్రీ చలసాని బాపయ్య తండ్రి కోటయ్య వగైరాల నుండి క్రయం పొంది నిర్వివాదముగా అనుభవించుచూ వారి జీవితకాలమునందు ది.06-05-2017న రిజిష్టర్డ్ వీలునామా నెం.146/బికె3/2017, సబ్ రిజిస్ట్రీ పటమటగా వీలునామాను వ్రాసి ది.19-02-2018న పరమపదించిన దరిమిలా, అందలి అంశములు ఆధారముగా వారి కుమారుడైన శ్రీ కిలారు శ్యామ్ కుమార్ స్వాధీన పరుచుకొని ది.25-05-2026న శ్రీ దేసవతు బాజి, తండ్రి సాంబయ్య గారికి విక్రయాధికారములను సంక్రమింపచేయుచూ నెం.3474/2026, తేది: 25-05-2026, సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నంగా రిజిష్టర్ ఇరివొకబుల్ జనరల్ పవర్ ఆఫర్ అటార్ని దస్తావేజును వ్రాసియున్న తద్విధంగా సంక్రమించిన అధికారములతో ది.06-07-2026న క్రయ దస్తావేజు నెం.4552/2026, సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నంగా క్రయం పొందిన ఆస్తియనీ మరియు 2వ ప్రతిగాగల స్థిరాస్తి శ్రీమతి కిలారు కమల, భర్త ఉమామహేశ్వరరావు ది.17-09-1979న క్రయ దస్తావేజు నెం.6262/1979, సబ్ రిజిస్ట్రీ, విజయవాడగా శ్రీ చలసాని బాపయ్య వగైరాల నుండి క్రయం పొంది నిర్వివాదముగా అనుభవించుచున్న స్థిరాస్తిని వారి నుండి ది.25-05-2026న క్రయ దస్తావేజు నెం.3473/2026, సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నంగా క్రయం పొందియున్న స్థిరాస్తులని, తదాది వారి సర్వ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములలో యున్న ఎటువంటి తనఖాలు గాని, కోర్టు గ్రంథములు గాని, మనోవర్తి దావాలు గాని మరి యే యితరమైన అన్యాక్రాంతములు లేని నిర్వివాదమైన ఆస్తియని వారు నా క్లయింట్లుతో నమ్మబలికి విక్రయ ఖరారును చేయుటకు సంసిద్ధులైయున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ, మరి యే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి పదిహేను రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిష్టరీ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీ లోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ రానియెడల నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి శ్రీమతి బుడ్డి ప్రియాంక గారికి కొంత సొమ్మును బయానాగా చెల్లించి నా క్లయింట్లు పేరిట గాని, లేక నా క్లయింట్లు కోరిన వారి పేరిట గాని వారి నుండి విక్రయ ఖరారును పొందగలరు. తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింట్లును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగాను బైండు చేయజాలవు.

షెడ్యూలు: ఎన్టీఆర్ జిల్లా, శ్రీ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కొండపల్లి మునిసిపల్ ఏరియాలో చేరిన ఇబ్రహీంపట్నం గ్రామ,

1వ ప్రతి: ఆర్.ఎస్.నెం.283/2బి1 దాఖలా చ.గ. 968లు లేక చ.మీ. 809.37ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు :** చలసాని బాపయ్య గారి ఆస్తి, -అ.122.0లు, **దక్షిణం:** కిలారు కమల గారి ఆస్తి - అ.72.0లు, **పడమర :** అ.33ల వెడల్పు గల రోడ్డు- అ. 120.0లు, **ఉత్తరం:** అ.33ల వెడల్పు గల రోడ్డు -అ. 72.0లు.

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 968లు లేక చ.మీ. 809.37ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు అందలి రివాజుగాగల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహాయున్నూ.

2వ ప్రతి: ఆర్.ఎస్.నెం.283/2బి1 దాఖలా చ.గ. 664లు లేక చ.మీ. 555.19ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** చలసాని బాపయ్య వగైరాల ఆస్తి -అ.85.0లు, **దక్షిణం:** విజయవాడ - హైదరాబాద్ హైవే- అ.72.0లు, **పడమర:** అ.33ల వెడల్పు గల రోడ్డు- అ.81.0లు, **ఉత్తరం:** కిలారు ఉమామహేశ్వరరావు గారి భూమి అ.72.0లు,

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 664లు లేక చ.మీ. 555.19ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు అందలి రివాజుగాగల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహాయున్నూ.

Dr. ధారా సత్యనారాయణ, Advocate, డోర్ నెం. 36-12-13/3, డా.కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్రాజపురం, విజయవాడ-520 010, Cell No. 94403 20435.
విజయవాడ, తేది: 31-08-2026.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్‌ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

బంగారం కొనబడును: బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 73311 65666

HEALTH & CARE

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరుగుటకు, జాయింట్‌పెయిన్స్‌కు విజయవాడ: శ్రీశరణంలాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్. ప్రతీ నెల 2,16 తేదీల్లో మందులు.

REAL ESTATE

LAND FOR SALE

INDUSTRIAL LAND FOR SALE
Industrial Plot N/A Converted, Ac. 2.80 Cents, Near NTPC Plant Parawada, Anakapalli District.
CONTACT: 7386776877

PLOT FOR SALE

కంకిపాడుజోన్ ఆకునూరులో ORRకి 500 మీటర్లలో హరివిల్లువారి వెంచర్‌లో 165 గజాల CRDA ప్లాట్ తూర్పుతో సేల్. గజం13 వేలు. ✆ 93466 36488

JOBS

Wanted Maths, P.S & Social Teachers for H.C English Fluency is Essential. Vamsi High School, Undavalli Centre. ✆ 98481 66010, 98481 88610.

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 91825 13039

మ్యారేజి సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఇన్‌చార్జ్ (F) జీ: 20K రిసెప్షనిస్ట్ (F) జీ: 15K ఏదైనా డిగ్రీ VJA-7 ✆ 87905 99799

WANTED
శ్రీప్రధ లూబ్స్ & పెట్రో కెమికల్స్
AP+TG తెలుగు రాష్ట్రాలకు ఇండస్ట్రియల్ మరియు కమర్షియల్ ప్రొడక్ట్స్ ముఖ్యంగా MTO, Toluene, Hexane మార్కెటింగ్ కోసం B2B సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
అనుభవం: 2 TO 8 సం॥లు B2B ఇండస్ట్రియల్ సేల్స్‌లో పై ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌లో అనుభవం / కస్టమర్ పరిచయాలు ఉన్నవారికి ప్రాధాన్యత.
జీతం: 30,000 to 50,000+ ఇన్‌సెంటివ్స్+TA, DA.
దరఖాస్తుకు పూర్తి బయోడేటా మరియు మిగిలిన వివరాలు పంపించగలరు. vishpt.edu@gmail.com
ఇంటర్వ్యూ Dates: 3-9-26, 4-9-26 టైం: 9 AM to 5 PM Venue : సన్నిధి హోటల్ NRP రోడ్డు, గాంధీనగర్, విజయవాడ.
79812 56333 99890 77477

కోటక్ మహీంద్ర బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd., VRS, Teachers మరియు Home Makers కావలెను. అర్హత : SSC to P.G. ✆ 77803 53463

WANTED LADY HINDI Home Tutor Gurunanak Colony, VJA ✆ 90522 77777

నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ టెక్నికల్ ఆపరేషన్స్ లో అనుభవంగల M/F 8మంది కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ రాజమండ్రినందు మాత్రమే పనిచేయుటకు కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt. Ltd., ✆ 91002 33999, 98662 48160.

విజయవాడలోని హాస్పిటల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, నర్సింగ్ (ANM/ GNM/ B.Sc Nursing) సిబ్బంది మహిళలు కావలెను. వసతి సౌకర్యం కలదు. (సి.వి/ రెజ్యూమె టు వాట్సప్) ✆ 70363 40277

విజయవాడ 1టౌన్ తారాపేటలోని PVC షాపులో పనిచేయుటకు 30 సం||లలోపు హెల్పర్స్ (పురుషులు) కావలెను. Contact: ✆ 98481 90646

ప్రముఖ రైస్ షాపులో పనిచేయుటకు గుమస్తాలు (Male) కావలెను. Qualification: Inter, Degree. జీతం: 20,000/-. సంప్ర: 94941 19188.

ఆకర్షణీమైన జీతం & ఇన్సెంటివ్ పద్ధతిపై ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు కావలెను
★ జనరల్ మేనేజర్స్ (మార్కెటింగ్) - F Qua: MBA + 2 yrs Relevant Experience
★ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F)
ఇంటర్వ్యూ : ఆది, సోమ, మంగళ 3 PM to 6 PM
✆ 97345 62999 ✆ 85238 08154

అమెజాన్‌లో డెలివరీ బాయ్స్ & గర్ల్స్ (పార్ట్ టైం 5-6 గం||) సంపాదన 20K-30K, ఆఫీసు స్టాఫ్ (ఫుల్ టైం - 10 గం||) లొకేషన్: గంగూరు, పెనమలూరు, పోరంకి, తాడిగడప, నిడమానూరు, కేశరపల్లె, గన్నవరం, కంకిపాడు. ✆ 79931 03133

లేడీ టెలీకాలర్స్ అర్హత ఏదైనా డిగ్రీ & బుక్‌వర్క్‌లో అనుభవం గల లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం. విజయవాడ. 99631 31354

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

తాగునీటి పైపునకు మరమ్మతులు

స్పందనలు: ★ మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధి చర్చి ఎదురుగా తాగునీటి పైపు నుంచి నీరు పోతుందని 'తాగునీరు వృథా' శీర్షికన సోమవారం ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. పైపునకు మరమ్మతులు చేయించారు. దీంతో శివారు ప్రాంతాలకు తాగునీరు సరఫరా సవ్యంగా సాగింది.

★ నాలుగో డివిజన్ ఆటోనగర్ వెటర్నరీ కాలనీ, సాయి దుర్గా మెస్ ప్రాంతంలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్ హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి సాగర్ బాబు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

★ మూడో డివిజన్ కరెన్సీనగర్, కామినేనినగర్ ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికురాలు విజయ రాజేశ్వరి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా కార్పొరేషన్ మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో ఫాగింగ్ చేయించారు.

★ 10వ డివిజన్ పీఅండ్‌టీ కాలనీలో 10-42/102 విద్యుత్తు స్తంభానికున్న వీధి దీపం కొన్ని రోజులుగా వెలగడంలేదని స్థానిక నివాసి జి.వెంకటేశ్వరరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

దుర్గమ్మకు బంగారు హారం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మ అలంకరణకు రూ.1.20లక్షల విలువ చేసే బంగారు హారాన్ని విజయవాడ సత్యనారాయణపురానికి చెందిన ఉపద్రష్ట శ్రీనివాస్ సోమవారం అందజేశారు. దాత 20.020 గ్రాముల బరువున్న హారాన్ని దుర్గమ్మ సన్నిధిలో ఉంచి పూజ చేయించారు. తర్వాత దాన్ని దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ సమక్షంలో దేవస్థానం అర్చకులకు అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం ఛైర్మన్, డిప్యూటీ ఈవో కిషోర్‌కుమార్ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఆకర్షిస్తూ.. సత్ఫలితాలిస్తూ

తూర్పులో దోమల యంత్రాలు.. మరికొన్ని చోట్ల ఏర్పాటు చేయాలని ప్రజల వినతి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

తూర్పు నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రాంతాల్లో దోమలను నిర్మూలించేందుకు నగరపాలక సంస్థ చేపట్టిన దోమల సంహారం సత్ఫలితాలను ఇస్తోంది. మూడో డివిజన్ కరెన్సీనగర్ 14వ సచివాలయం సామాజిక భవనం, 11వ డివిజన్ పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన 'మస్కిటో ఎలిమినేషన్ ట్రాప్' యంత్రం వల్ల రోజుకు భారీగా దోమలు పట్టుబడుతున్నాయి. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే శివారు కాలనీలకు దోమల బెడద తప్పుతుంది.

పని తీరిదీ..: రాష్ట్రంలో మొదటిసారిగా గుంటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ యంత్రం అద్భుతంగా పని చేస్తోందని విజయవాడ నగరపాలక సంస్థ ఇక్కడా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా పంటకాలువ డ్రెయిన్ బాయన బాబూజీ రహదారి పక్కనే ఉన్న కార్పొరేషన్ సామాజిక భవనంలో ఏర్పాటు చేశారు. ఈ యంత్రం దాదాపు 250-300 మీటర్ల దూరంలోని దోమలను ఆకర్షిస్తోందని అధికారులు గుర్తించారు. యంత్రంలో కార్బన్ డై ఆక్సైడ్ సిలిండర్‌తో పాటుగా దోమలను ఆకర్షించేలా ఏర్పాట్లు చేశారు. పూర్తిగా ఏఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తోంది. సాయంత్రం నుంచి రాత్రి వరకు గుంపులుగా దోమలు యంత్రం వద్దకు వస్తున్నాయని కార్పొరేషన్ మలేరియా అధికారి శ్రీనివాసరావు చెబుతున్నారు.

దోమల నిర్మూలన యంత్రాన్ని పరిశీలిస్తున్న కాలనీవాసి

రద్దీ ప్రాంతాల్లో..

జనావాసాలు రద్దీ ప్రాంతాలైన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ఆటోనగర్ పరిసర కాలనీలు, ఈఎస్ఐ కార్మిక ఆస్పత్రి, గుణదల సెంటర్, హైటెన్షన్ రోడ్డు, పుల్లేటికట్ట ప్రాంతాల్లో మరిన్ని యంత్రాలను ఏర్పాటు చేస్తే వెసులుబాటుగా ఉంటుంది. యంత్రానికి విద్యుత్తు అవసరం దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయంలోనే ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. దోమల పొగ పెట్టడం కన్నా మరిన్ని యంత్రాలను ఏర్పాటు చేస్తే కాలనీలకు వెసులుబాటుగా ఉంటుంది. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో సామాజిక భవనాలు ఉండడంతో, కాలనీ కమిటీల ఆర్థిక సాయంతో మరిన్ని యంత్రాలు కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న కూటమి ప్రభుత్వం

కృష్ణలంక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి పేదల ఆకలిని తీరుస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కృష్ణలంక 20వ డివిజన్‌లోని అన్న క్యాంటీన్‌ను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అల్పాహారం చేస్తున్న వారితో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అతి తక్కువ ఖర్చుతో పేదల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేశారన్నారు. క్యాంటీన్ నిర్వహణలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట గొరిపర్తి నామేశ్వరరావు, కొవ్వూరి కిరణ్, కేశనం భావన్నారాయణ, నిమ్మల జ్యోతిక, తాడువాయి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రింగు రోడ్డు సెక్షన్ పరిధిలోని 11 కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల మధ్య మారుతి కో-ఆపరేటివ్ కాలనీ, వాసవీ కాలనీ, ఫన్ టైమ్ రోడ్డు, ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలుపుదల చేస్తున్నామని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గుణదల కార్యనిర్వాహక ఇంజినీరు డి.విశ్వేశ్వర ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

పారదర్శకంగా బాధ్యతలు నిర్వర్తిస్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అమరావతిలోని విట్ యూనివర్సిటీలో ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకు రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ఏపీ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2026'లో భాగంగా ఈ నెల 2న జరిగే బాడీ బిల్డింగ్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లూరి అశోక్ న్యాయనిర్ణేతగా నియమితులయ్యారని సంఘం అధ్యక్షుడు బి.మనోహర్ తెలిపారు. అశోక్ నియామకం పట్ల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు బెజవాడ రవికుమార్, ప్రధాన కార్యదర్శి వడపల్లి శ్రీనివాసరాజు, న్యాయనిర్ణేతల కమిటీ ఛైర్మన్ గల్లా శ్రీను, జిల్లా సంఘం ఛైర్మన్ గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. పోటీలను నిష్పక్షపాతంగా, క్రీడా నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

తాళ్లూరి అశోక్

క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి

కృష్ణలంక, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని కృష్ణలంక ఏపీఎస్సారెమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని మోడల్ స్పోర్ట్స్ స్టేడియంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కళాశాల ఆవరణలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏపీఎస్సారెమ్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక స్థాయి నుంచి జూనియర్ కళాశాల వరకు అన్ని విద్యా సంస్థలు ఉన్నాయని.. ఇక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే సౌలభ్యంగా ఉంటుందని స్థానికులు కోరినట్లు చెప్పారు. ఇక్కడి మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ముందుకు వచ్చి సీఎస్ఆర్ నిధుల్లో భాగంగా అందించిన రూ.35లక్షలను జిల్లా కలెక్టర్‌కు అందజేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు రూపొందించారని, అందులో భాగంగా ఇక్కడ మైదానాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా కోరామన్నారు. ఇందుకు మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించి అధికారులతో పాటు తాను కూడా మైదానాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో వీఎంసీ జోనల్ కమిషనర్ షమి, ఈఈ రామారావు, వెంకటేశ్వరరావు, ఓబుల్ నాయుడు, గొరిపర్తి నామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు వేదికలు, శిక్షణ, ప్రోత్సాహకాలు, వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. గత నెల 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన అమరావతి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ(డీఎస్ఏ)కు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు పలు క్రీడాంశాల్లో తలపడి 13 పసిడి, 12 రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, యోగా క్రీడాంశాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, శిక్షకులు కె.భాస్కర్, నవీన్‌కుమార్, స్వామి, ఇసాక్, చిరంజీవి, ఎస్.సంతోష్, ఆంజనేయులు, శిరీష, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కలెక్టర్ జి.లక్ష్మీశ, డీఎస్ఏ శిక్షకులు

ప్రజా ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్‌లో ప్రజలు తెలిపే సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. కాలయాపన చేయడంగానీ.. వేరొక విభాగానికి బదిలీ చేయడం లాంటివి చేయవద్దని సూచించారు. పురమిత్ర యాప్‌లో నమోదయ్యే ఫిర్యాదులపైనా దృష్టి సారించాలని కోరారు. మొత్తం 11 మంది తమ సమస్యలను తెలియజేశారు. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 4, ఇంజినీరింగ్ విభాగానికి 3, ప్రజారోగ్యం 2, రెవెన్యూ, స్పెషల్ సెల్‌కు సంబంధించి ఒక్కో సమస్య వచ్చాయి. అదనపు కమిషనర్లు డి.చంద్రశేఖర్, కె.శకుంతల, చీఫ్ ఇంజినీర్ సత్యకుమారి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

సేవా కార్యక్రమాలపై సమీక్ష

పటమట, న్యూస్‌టుడే: పటమట సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం పటమటలోని సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు, సంఘం తరఫున పెంచుతున్న మొక్కల సంరక్షణపై చర్చించారు. అనంతరం సంఘం సభ్యులకు ఆహారపు అలవాట్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలవరపు ప్రసాద్ వివరించారు. సంఘం గౌరవాధ్యక్షుడు సూర్యదేవర పాపారావు, కార్యదర్శి కొల్లిపర రామ్మోహన్‌రావు, కోశాధికారి వసంతం శివశంకరరావు, సభ్యులు కొల్లి వెంకట సుబ్బారావు, రాయుడు, చిరంజీవరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పితే.. అంతే

ఆరో డివిజన్‌లోని గులాం మోహిద్దీన్ నగర్‌లో మెట్లు దెబ్బతిన్నాయి. వీటిపై నిత్యం సుమారు ఇరవై కుటుంబాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో అదుపు తప్పి పడిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

పరిశోధన పత్రాలను పంపించండి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 18, 19 తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన ప్రత్యేక వెబ్‌సైట్‌ను కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ సోమవారం మొగల్రాజపురంలోని కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, వైస్ ప్రిన్సిపల్ ఎం.మనోరంజని మాట్లాడుతూ.. ఆసక్తి గల విద్యార్థులు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ స్మార్ట్ అండ్ సస్టేయినబుల్ టెక్నాలజీస్ అనే అంశంపై పరిశోధన పత్రాలను అక్టోబరు 30వ తేదీ లోపు పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు 94411 76980 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు. నవంబరు 19 నుంచి 21 వరకు వికసిత్ భారత్ శీర్షికతో ఇండియన్ ఎకనామిక్స్ అండ్ అల్లైడ్ సైన్సెస్ అసోసియేషన్ 7వ వార్షిక అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వయిజర్ ఎల్.కె.మోహనరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టి.ఎస్.రవికిరణ్, సామ్రాట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో లలిత ప్రసాద్ తదితరులు

'వ్యాపారిని కిడ్నాప్ చేసింది కిరాయి ముఠానే'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గతంలో విజయవాడ, రెండేళ్లుగా తెనాలిలో నివాసం ఉంటున్న వ్యాపారి నాగవీరయ్య అదృశ్యం కేసులో మిస్టరీ క్రమంగా వీడుతోంది. ఆదివారం వ్యాపారి భార్య, బంధువులు, సహజీవనం చేస్తున్న మహిళ, ఆమె బంధువులను పోలీసులు విచారించారు. తమకు లభించిన క్లూస్ ఆధారంగా సీఐ నాయబ్‌రసూల్, ఎస్సైలు ఆనంద్, ప్రసాద్ పర్యవేక్షణలో మూడు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నంబరు ప్లేటు లేని కారు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. వ్యాపారిని ఎక్కించుకున్న కారు రేపల్లె మార్గంలోకి వెళ్లిందని గుర్తించారు. ఆస్తి వివాదాల నేపథ్యంలో నాగవీరయ్య బంధువే భట్టిప్రోలు ప్రాంతానికి చెందిన కిరాయి ముఠాతో అతడిని కిడ్నాప్ చేయించినట్లు విచారణలో తేలిందని సమాచారం. నిందితుల్లో కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. వ్యాపారి ఆచూకీ ఇంకా లభించని నేపథ్యంలో కిరాయి ముఠా అతడిని ఏదైనా చేసిందా? అన్న కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

వ్యభిచార గృహంపై దాడి

పటమట: ఇళ్ల మధ్యలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఇంటిపై పటమట పోలీసులు సోమవారం దాడి చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని కనకదుర్గా గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం అందింది. దీంతో దాడి చేసి నిర్వాహకుడు కొప్పెళ్ల నాగరాజుతో పాటు ఒక విటుడు, ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్ కిషోర్ తెలిపారు.

నగలు మాయం అయ్యాయని ఫిర్యాదు

కృష్ణలంక: బంగారు ఆభరణాలు మాయమయ్యాయని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా ఏటుకూరుకు చెందిన ఉదయలక్ష్మి జగ్గయ్యపేటలోని బంధువుల ఇంట్లో జరిగే వేడుకకు వెళ్లేందుకు చిన్న కూతురు, తోటికోడలు. ఆమె చిన్న కూతురితో కలిసి సోమవారం ఉదయం గుంటూరులో బయలుదేరి 10 గంటలకు విజయవాడ బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం నలుగురూ జగ్గయ్యపేట వెళ్లే బస్సు ఎక్కారు. బస్సు కొద్దిదూరం వెళ్లే సరికి ఆధార్ కార్డును చూపేందుకు సంచిలో ఉంచిన పర్సు కోసం చూడగా కనిపించలేదు. దీంతో కృష్ణలంక పీఎస్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. అందులో సుమారు 80 గ్రాముల విలువైన బంగారు హారం, నెక్లెస్, ఉంగరాలు ఉన్నాయని వాపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి బస్‌స్టేషన్‌లోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు.

వైద్య విద్య ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ప్రైవేటు అన్ ఎయిడెడ్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి పెంచిన వైద్య విద్య ఫీజులను వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. యూజీ వైద్య, దంత కోర్సులు, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సుల ఫీజులను పెంచడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలపై అదనపు ఆర్థికభారం పడుతుందన్నారు. ఇప్పటికే భారీ ఫీజులతో విద్యార్థులు విద్యా రుణాలు, కుటుంబ వనరులపై ఆధారపడుతున్నారని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెంచి, కొత్త కళాశాలలను బలోపేతం చేయాలని కోరారు.

ప్రమాద బీమా సౌకర్యం అభినందనీయం

పటమట, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన 2వ డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్త పాములూరి ప్రసాద్‌కు తెదేపా సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును సోమవారం న్యూ పీ అండ్ టీ కాలనీలోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ నివాసంలో ప్రసాద్ కుటుంబ సభ్యులకు సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. ఇలాంటి బీమా సౌకర్యాన్ని కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి పథకాలు మరిన్ని అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ, నాయకులు క్రాంతి కుమార్, సాంబశివరావు, గాబ్రియేల్, కృష్ణ ప్రసాద్, రత్నశ్రీ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందజేస్తున్న సినీ నటుడు సుమన్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు

2న జనసేన నాయకులతో భారీ ర్యాలీ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఈ నెల 2వ తేదీన నగరంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి అమ్మిశెట్టి వాసు అన్నారు. ఎంజీరోడ్డులోని పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నగరంలో సుమారు ఐదు వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బందరు రోడ్డు మీదగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ, అనంతరం కళాక్షేత్రంలో బహిరంగ సభను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అడ్డుగా ఉంది.. తొలగించండి

19వ డివిజన్‌లోని విద్యుత్తు ఉపకేంద్రం, నగరపాలక సంస్థ పార్క్ పక్కన కొద్ది రోజుల నుంచి ఓ పాత కారు ఉంటోంది. వీటిలోకి రాత్రి సమయంలో శునకాలు చేరి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మరోవైపు రహదారి పక్కనే ఉండడం వల్ల రాకపోకలకు అడ్డంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. దీన్ని తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

\- న్యూస్‌టుడే, లబ్బీపేట(విజయవాడ సిటీ)

పార్క్ వద్ద పాత కారు

వైద్యాధికారులకు ఉద్యోగోన్నతులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఇద్దరు డిప్యూటీ సివిల్ సర్జన్‌లకు సివిల్ సర్జన్(జనరల్ లైన్)గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం 797 ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పని చేస్తున్న డా.టీవీఎస్ మంగాదేవికి గుంటూరు జోనల్ మలేరియా అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. కుటుంబ నియంత్రణ విభాగంలో ప్రోగ్రామ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డా.చి.నిర్మలా గ్లోరీకి విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్(సీఎంఓహెచ్)గా నియమించారు. ఆమెను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ప్రత్యేక విధుల కోసం(ఎఫ్ఎస్‌డీ) కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది. పదోన్నతి పొందిన అధికారులు ఉత్తర్వులు అందిన 15 రోజుల్లో కొత్త పోస్టులలో చేరాలని ఆదేశాలిచ్చింది. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల ఫలితాలకు లోబడి ఈ పదోన్నతులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అడవులను కాపాడడం మన బాధ్యత

సదస్సుకు హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : అడవులను కాపాడుకోవడం వల్ల పర్యావరణంతో పాటు జీవవైవిధ్య సంరక్షణ జరుగుతుందని నాగార్జున విశ్వవిద్యాలయం అటవీశాఖ విభాగం అధ్యాపకుడు వి.మనోజ్ రెడ్డి అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్థిరమైన భవిష్యత్తు కోసం హరిత వృత్తి అవకాశాలపై సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. అటవీ విద్య, ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.వి.దుర్గావతి, వృక్షశాస్త్ర విభాగాధిపతి టి.సలోమి తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రం తాండవిస్తోంది

ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఎదురుగా గుణదల వెళ్లే రహదారి ఇరువైపులా రోడ్డు వేసేందుకుమ తవ్విన గోతుల్లో వర్షపునీరు నిలిచి అపరిశుభ్రం తాండవిస్తోంది. లయోల కళాశాల పాత సంజీవని హాస్టల్ నుంచి మహానాడు రోడ్డు జంక్షన్ వరకు రూ.9 లక్షలతో చేపట్టిన రహదారి మరమ్మతు పనుల్లో జాప్యం జరుగుతోంది. గోతులు తీసి వదిలేయడంతో మురుగు నీరు తిష్ఠ వేస్తోంది. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అనుసంధానం మరిచారు

మూడో డివిజన్ కరెన్సీనగర్ బాయన బాబూజీ రోడ్డులో సైడు కాలువల వ్యవస్థ అనుసంధానం చేయకపోవడంతో మురుగునీరు సవ్యంగా పారడంలేదు. కరెన్సీనగర్, రామవరప్పాడు ప్రాంతాల నుంచి వాడుక నీరు పంటకాలువలోకి మళ్లించే ప్రాంతంలో డ్రెయిన్ అసంపూర్తిగా ఉంది. అక్కడ తూములు వేసి సీసీ డ్రెయిన్‌కు సరిగా కలపకపోవడంతో మురుగు దుర్వాసన వస్తోంది.

\- న్యూస్‌టుడే, కరెన్సీనగర్


అంతిమయాత్ర
శ్రీ ఉన్నం వెంకట సత్యనారాయణ (బాబు) గారు
S/o. సూరి మేస్త్రి గారు, SVS ట్రావెల్స్
ది. 31-8-2026 సోమవారం రాత్రి పరమపదించినారు. అంతిమయాత్ర 1-9-2026 మంగళవారం మధ్యాహ్నం 1 గం||లకు రూన్సీ రెసిడెన్సీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, రోడ్ నెం.1, విజయవాడ నుండి బయలుదేరును. శోకతప్త హృదయాలతో..
కుటుంబ సభ్యులు
✆ 98492 35932

రోడ్డుపై ప్రమాదం.. అప్రమత్తమైన పోలీసులు

గవర్నర్ కాన్వాయ్‌కు తప్పిన ఆటంకం

పటమట, న్యూస్‌టుడే: గవర్నర్ కాన్వాయ్ వస్తున్న సమయంలో జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొని రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో పోలీసులు అప్రమత్తమై నిమిషాల వ్యవధిలో తొలగించారు. సోమవారం రాత్రి 8.45 గంటల సమయంలో రామవరప్పాడు రింగ్ నుంచి బెంజిసర్కిల్ వైపు వెళ్తున్న రెండు కార్లు నోవాటెల్ వద్ద జాతీయ రహదారిపై ఢీకొన్నాయి. ఈ క్రమంలో ఓ కారు టైర్లు పగిలిపోగా.. మరో కారు దెబ్బతిని రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయాయి. అదే సమయంలో గన్నవరం విమానాశ్రయం నుంచి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విజయవాడలోని రాజ్ భవన్‌కు బయలుదేరారు. దీంతో టోయింగ్ వాహనం వచ్చే వరకు ఆగే సమయం లేకపోవడంతో అక్కడ రూట్ బందోబస్త్‌లో ఉన్న మాచవరం సీఐ చంద్రశేఖర్ వెంటనే స్పందించారు. పోలీసు సిబ్బందితో పాటు అక్కడున్న ప్రయాణికుల సహకారంతో ప్రమాదానికి గురైన రెండు కార్లను రోడ్డుపై నుంచి పక్కకు తొలగింపజేశారు. సకాలంలో వాహనాలను తొలగించడంతో గవర్నర్ కాన్వాయ్ ఎలాంటి ఆటంకం లేకుండా ముందు సాగింది.

ధ్వంసమైన కార్లను తొలగిస్తూ..

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ ఎ.ఎస్.ఎన్. ప్రసాద్ గారు
Superintendent Engineer (AP TIDCO),
Municipal Engineer (FAC), Gudivada
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది, కుటుంబ ఉన్నతికి ఎంతో శ్రమించి, ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా మీ భావిజీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ...
కుమార్తె: కుసుమ మౌనిక, USA
అర్చన, Dr. దీప్తి మరియు బంధుమిత్రులు

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 90329 22364, మైలవరం: 80085 74705

? కొండపల్లి ఆరో డివిజన్ పరిధిలోని రోడ్లపై ఆరు అంగుళాల పైపులైన్లు అడ్డుగా ఏర్పాటు చేశారు. వాటికి ఐరన్ కవర్లు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వాహనదారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - రాఘవరావు, కొండపల్లి ✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -వెంకటరత్నం, మున్సిపల్ మేనేజర్ - న్యూస్‌టుడే, కొండపల్లి

స్పందన: ★ తిరువూరు 10, 15 వార్డుల్లోని డ్రెయిన్లలో కొందరు చెత్త, వ్యర్థాలు వేస్తున్నారని స్థానికులు అబ్దుల్ బాషా, ప్రసాదరావు సమస్యను ‘ఈనాడు’ మేము తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి విజయ్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. – న్యూస్‌టుడే, తిరువూరు ★ రెడ్డిగూడెం పంచాయతీ 2వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికులు పంచాయతీ కార్యదర్శి నాగబాబుకు తెలిపారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

వంటశాలలో సిబ్బందికి సూచనలు చేస్తున్న రమేష్‌బాబు

రంగాపురం కేజీబీవీని తనిఖీ చేసిన ఎంఈవో

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రంగాపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఎంఈవో పి.రమేష్‌బాబు సోమవారం తనిఖీ చేశారు. వంటశాలలను పరిశీలించి నిల్వ ఉన్న సరకులు, కూరగాయలను తీసివేయాలని సిబ్బందికి సూచించారు. వంటశాల ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.

ధర వరలు

టమాట 30, వంగ 24, పచ్చి మిర్చి, బజ్జీ మిర్చి 35+35, బెండ 14, కాకర 28, బీర నాటు, సంకర 24+30, క్యారెట్ 42, గోరుచిక్కుడు 24, ఉల్లిపాయలు 50, చామ 36, చిక్కుడు జంక్షన్, నాటు 30+34, మునగ 6+5, బీన్స్ 96, బీట్‌రూట్ 42, కంద 36, కీరదోస 52, సొరకాయ 10+8, అరటి 8+7, దోసకాయ 16, పొట్లకాయ 20+15, నిమ్మకాయలు 60+48, ఆకుకూరలు 6+3, దొండ 30, క్యాబేజీ 24, బంగాళదుంప 25, క్యాప్సికం 52, చిలకడదుంప 48, కొత్తిమీర 20+10, పుదీనా 15+5, గుడ్డు 6.20, అల్లం పాత, కొత్త 183+89, వెల్లుల్లి 189, ఆకరకాయ 140. పైన తెలిపిన ధరలు తిరువూరు రైతుబజార్లో మంగళవారం ఉదయం 7 గంటల వరకు మాత్రమే వర్తిస్తాయి. వినియోగదారులకు ఏవైనా సమస్యలు ఉంటే ఎస్టేట్ అధికారి చిట్టిబాబు 99129 11789లో సంప్రదించండి. - న్యూస్‌టుడే, తిరువూరు

గోడు వినండి.. పరిష్కరించండి

తిరువూరు, న్యూస్‌టుడే

తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం ఆర్డీవో ఎ.కుమార్ ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఆయనకు అందించారు. వీటిలో అధిక శాతం భూసంబంధిత సమస్యలే ఉన్నాయని ఆర్డీవో కుమార్ తెలిపారు.

★ విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన మద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తన తండ్రి నుంచి వచ్చిన భూమి 2.18 సెంట్లు ఉంది. 1965 లోనే ఆయన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కానీ గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి నిషేధిత భూముల చట్టం 22ఎ కింద నమోదు చేసి ఉంది. తమకు ఆధారమైన భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బాధితుడు ఫిర్యాదు చేశారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో కుమార్

★ ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణకు ఆర్ఎస్ నంబర్ 1044-2లో 7 ఎకరాల 25 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. అది గయ్యాళి భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయ్యింది. దాన్ని పట్టా భూమిగా మార్చాలని గతంలో పలుమార్లు ఎ.కొండూరు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై మరలా అర్జీతో వినతిపత్రం అందించారు.

★ గంపలగూడెం మండలం పెదకొమిర పంచాయతీ తోటమూల రింగ్ సెంటర్ సమీపంలో ఇస్లాం, బిబ్బిమ్మ, శ్రీనివాసరావులు 45 ఏళ్ల నుంచి సర్వే నంబర్ 62-1, 62-3, 62-4లోని ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్లలో నివాసం ఉంటున్న కొందరికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు వివరించారు. తమకు కూడా పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

★ ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన పొట్లూరి కోటేశ్వరమ్మకు ఆర్ఎస్ నంబర్ 287-3లో 1.50 సెంట్ల భూమి ఉంది. కానీ ఇటీవల జరిపిన రీసర్వేలో 1.37 సెంట్ల భూమి మాత్రమే ఆన్‌లైన్‌లో చూపిస్తుంది. మిగిలినది వేరే వారి పేరున కలిపినట్లు చూపిస్తుందని, తమ భూమిని తిరిగి తనకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్‌యూబీ పనుల ప్రారంభం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి ఆర్చీఎం కాలనీ వద్ద ఆర్‌యూబీ(రైల్వే అండర్ బ్రిడ్జి) పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. కొండపల్లి- ఈలప్రోలు మధ్య రాకపోకలు సాగించే వారికి ఈ గేటు ఇప్పటి వరకు ఆటంకం కలిగించింది. ఎన్టీటీపీఎస్‌కు వెళ్లే వ్యాగన్లను అక్కడి లైన్ పట్టాలపైనే అధిక సమయం నిలిపి ఉంచడంతో ఆర్చీఎం కాలనీ రైల్వే గేటును మూసి ఉంచేవారు. దీంతో కొండపల్లి నుంచి ఈలప్రోలు, గుంటుపల్లి, పైడూరుపాడు, రాయనపాడు వెళ్లే వారు వేచి ఉండాల్సి వచ్చేది. దీనిపై ఈలప్రోలు గ్రామస్థులు పలుమార్లు ఎంపీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ అక్కడ ఆర్‌యూబీ నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖను కోరారు. అంగీకరించిన రైల్వే శాఖ భూసర్వే పనులు పూర్తి చేసి పనులు ప్రారంభించింది.

బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన తెదేపా

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించనున్న ‘జయహో బీసీ’ మహాసభకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. మిగిలిన పనులను దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయపురంలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే

కొండపల్లి, న్యూస్‌టుడే : దశాబ్దాల కల అయిన వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. కొండపల్లి 29వ డివిజన్‌లో ‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కరపత్రాలను స్థానికులకు అందజేశారు. వైస్ ఛైర్మన్ శ్రీను, పార్టీ నాయకుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో మహిళకు కరపత్రం అందిస్తున్న తెదేపా నాయకులు

స్పందించారు.. చొరవ చూపారు

కొండపల్లి, న్యూస్‌టుడే : ‘గుక్కెడు నీళ్లు ఇవ్వండి’ అంటూ ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనానికి కొండపల్లి పురపాలిక పాలకవర్గం స్పందించింది. కొండపల్లి-ఈలప్రోలు మధ్య ఉన్న జగనన్న కాలనీలోని ప్రధాన మార్గాల్లో రూ.10 లక్షల వ్యయంతో తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయించారు. రెండు నెలల కిందట టెండర్లు దక్కించుకున్న గుత్తేదారుడు పనులు ప్రారంభించకుండా వెళ్లిపోయినా మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ చొరవతో పురపాలికలో పనులు చేసే గుత్తేదారుడు వాటిని పూర్తి చేశారు.

ఆదిభట్ల, ఆరుద్రల జయంతి

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలనులో సోమవారం ప్రముఖ అభ్యుదయ కవి ఆచార్య ఆరుద్ర, హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంతిని నిర్వహించారు. ఇరువురు వారి రంగాల్లో పేరుగడించారని వక్తలు అన్నారు. వారి ద్దరి చిత్రపటాలకు చిన్నారులు, గ్రామస్థులు నివాళులర్పించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం): సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని, గంజాయి రహిత గ్రామాలకు ప్రజలు సహకరించాలని పశ్చిమ డీసీపీ రామకృష్ణ సూచించారు. గుంటుపల్లి గ్రామంలోని ఎన్టీఆర్, అంబేడ్కర్ కూడళ్ల వద్ద సోమవారం రాత్రి ఇబ్రహీంపట్నం పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరు సహకరించాలని చెప్పారు. ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో ఉండాలని సూచించారు. నేర చరిత్ర ఉన్నవారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రమ్మణ్యం, గుంటుపల్లి సెక్టారు ఎస్సై సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డీసీపీ రామకృష్ణ

అత్యున్నతమైంది.. ఉపాధ్యాయ వృత్తి

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ‘స్టూడెంట్ లెక్చరర్’ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మాధవి సోమవారం తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులకు కళాశాల తెలుగు విభాగాధిపతి దేవానంద్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన తరగతి నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమని, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే గురువు లక్ష్యమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అబూబకర్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

కళాశాలలో మాట్లాడుతున్న దేవానంద కుమార్

టెట్ నిబంధన రద్దు చేయాలని వినతి

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధన రద్దు చేయాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌తో సెప్టెంబరు 3న తలపెట్టనున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సోమవారం యూటీఎఫ్ మైలవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈవో, తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందజేసి చలో విజయవాడ గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతిరావు, ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయం వద్ద గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గంజాయిపై ఉక్కుపాదం మోపాం

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని మైలవరం సీఐ కె.కిశోర్‌బాబు అన్నారు. గంజాయి రహిత మైలవరమే లక్ష్యంగా ఈగల్ ఛాలెంజ్ కింద డ్రోన్‌తో వినూత్న ప్రచారాన్ని మైలవరం పోలీసులు సోమవారం ప్రారంభించారు. ప్రధాన కూడళ్లలో గంజాయి అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం రింగుకూడలి, సినిమాహాల్ సెంటర్లలో సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గంజాయి అమ్మకాలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరులో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎస్సై శాతకర్ణి, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో అవగాహన కల్పిస్తున్న కిశోర్ బాబు

ఇబ్రహీంపట్నం: సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో..

ఓట్లు పోతాయ్.. సర్

సంబంధిత ధ్రువపత్రాలు అందించాలంటున్న అధికారులు

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

తుది ఓటరు జాబితాలు సిద్ధం చేయడానికి అధికార యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా కొండపల్లి పురపాలిక పరిధిలో 5,629 మందికి వివిధ సవరణలకు సంబంధించి నోటీసులు సిద్ధం కాగా బీఎల్‌వోలు ఓటర్లకు ఇస్తున్నారు. ఇందులో ఎనామిలిస్ 529 మంది ఓటర్లు ఉండగా, నో మ్యాపింగ్ పరిధిలో 600 మంది ఉన్నారు. దీంతో పాటు 2002 జాబితాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి కాని ఓటర్లకు సైతం నోటీసులు ఇస్తున్నారు.

★ ఎనామిలిస్ జాబితాలోని ఓటర్లను మూడు విభాగాలుగా విభజించారు. 1987 జులై ఒకటో తేదీకి ముందు పుట్టిన వారు సవరణ జాబితాలో ఉంటే సంబంధిత ధ్రువపత్రాలను ఏఈఆర్‌వోకు సమర్పించాలి. 1987 జులై నుంచి 2004 నవంబరు మధ్య పుట్టిన వారు తల్లిదండ్రుల్లో ఒకరి ధ్రువపత్రాన్ని అందజేయాల్సి ఉంది. ఇక 2004 డిసెంబరు నుంచి పుట్టిన వారు స్వీయ ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రులకు సంబంధించిన ధ్రువపత్రాలను జత చేసి ఇవ్వాలి.

★ సవరణ జాబితాలో ఉన్న వారందరూ అందుకు సంబంధించిన పత్రాల సమర్పణకు సెప్టెంబరు 20 వరకూ గడువు ఇచ్చారు. సంబంధిత ఓటరు అవసరమైన ధ్రువపత్రం బీఎల్‌వోకు అందజేయాల్సి ఉంటుంది. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత గడువు లోగా ఈఆర్‌వో, ఏఈఆర్‌వో ఎదుట విచారణకు హాజరు కావాలి. ఆ సమయంలో ఆధార్, ఎన్నికల సంఘం ఆమోదించిన 11 రకాల ఆమోద పత్రాలు జనన ధ్రువపత్రం, పదో తరగతి సర్టిఫికెట్, పాస్‌పోర్టు, కుల ధ్రువపత్రం, ప్రభుత్వ ఉద్యోగి అయితే ఐడీ కార్డు, జాతీయ పౌరుల నమోదు పత్రం, ఇతర ప్రభుత్వ పత్రాలు తగినవి సమర్పించి అర్హత నిరూపించుకోవాలి.

ఓటరుకు నోటీసు అందిస్తున్న బీఎల్‌వో

★ **అందరూ అర్హత పొందాలి..:** సవరణకు గురైన ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి సంబంధిత పత్రాలను కొండపల్లి, ఇబ్రహీంపట్నంలోని పుర కార్యాలయాల్లో అందజేయాలి. తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా సవరణ అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ఇచ్చింది. వీడియో కాల్‌లో అధికారి ముందు హాజరై ఓటు సవరణ అంశాలను తెలిపి, వాటిని వాట్సప్ ద్వారా పంపి సవరణ చేసుకోవచ్చు.

- శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, కొండపల్లి

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న దాత

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలకు జడ్పీటీసీ మాజీ సభ్యుడు గద్దె రమణ, తన మాతృమూర్తి జ్ఞాపకార్థం సోమవారం మైక్ సెట్‌ను వితరణగా అందజేశారు. అలాగే ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రమణ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్వానంగా మారి.. రాళ్లు లేచి..

వల్లంపట్ల గ్రామంలోకి వెళ్లే రోడ్డు మొత్తం అధ్వానంగా మారి రాళ్లు లేచి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు, బాటసారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోయి గాయాల పాలయ్యారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు రహదారికి మరమ్మతులు చేయించి సమస్యను తీర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఎ.కొండూరు

చింతకాయలు కిలో రూ.400

విస్సన్నపేట, గంపలగూడెం, న్యూస్‌టుడే : వర్షాకాలంలో లభించే చింతకాయల ధరను అమాంతం పెంచేశారు. విపణిలో సోమవారం కిలో రూ.400 ఉంది. రెండు రోజుల కిందట రూ.600, అంతకు పూర్వం రూ.వెయ్యి కూడా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో వీటి ధరను చూసి ప్రజలు బిత్తరపోతున్నారు.

భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు వేదికలు, శిక్షణ, ప్రోత్సాహకాలు, వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. గత నెల 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన అమరావతి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ(డీఎస్ఏ)కు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు పలు క్రీడాంశాల్లో తలపడి 13 పసిడి, 12 రజత పతకాలు కైవసం చేసుకున్నారు.

పంట రుణాలు మంజూరు చేయండి

కంభంపాడులో కౌలు రైతు సంఘం నాయకుల నిరసన

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని కౌలు రైతులకు భూయజమానులతో సంబంధం లేకుండా పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం మండల పరిధిలోని కంభంపాడు కేడీసీసీ బ్యాంకు ఆవరణలో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ ఆజాద్‌కు అందించారు. సీపీఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, లక్ష్మయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని మాధవరం గ్రామంలో దోమల బెడద ఎక్కువైందని ప్రజలు స్వర్ణ గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేయగా అధికారులు స్పందించారు. సిబ్బందితో గ్రామంలో ఫాగింగ్ చేయించారు. పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతలకు తప్పని నీటి కష్టాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మెట్ట ప్రాంతమైన తిరువూరు నియోజకవర్గంలో మిరప సాగు చేస్తున్న రైతులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలు నాటిన మొక్కలకు అవసరమైన తేమను అందించడంతో అన్నదాతలు ఊరట చెందారు. ఇంకా మిరప సాగు చేస్తున్న వారికి మొక్కలు నాటే సమయంలో పాదుల్లో పోసేందుకు నీరు లభించడం లేదు. ఏటా భారీ వర్షాలకు వాగుల్లో, ఎన్నెస్పీ కాల్వల్లో నీరు పారుదల ఉండడంతో మొక్కలు నాటేందుకు సానుకూలంగా ఉండేది. ఇప్పుడు ఎల్‌నినో కారణంగా భారీ వర్షాలు లేక కాల్వల్లో నీటి ప్రవాహం లేదు. దీంతో అందుబాటులో ఉన్న బోర్ల నుంచి నీరు డ్రమ్ముల్లో తెచ్చుకుని మిరప మొక్కలు నాటుతున్నారు.

గంపలగూడెం మండలంలో డ్రమ్ములతో నీరు తెచ్చుకుని మొక్కలు నాటుతున్న కూలీలు

విద్యార్థులకు అవగాహన సదస్సు

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటరత్నం, లయన్స్ క్లబ్ విజయవాడ డైమండ్స్ ఆధ్వర్యంలో ఫ్రెష్మన్ విభాగం సహకారంతో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మైక్రో లింక్ ఐటీ ఎండీ ఎం.సాంబశివరావు రిసోర్స్‌పర్సన్‌గా పాల్గొని పలు అంశాలను వివరించారు. ఎస్.వెంకటరత్నం, 2026- 27 నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకార వేతనాలు, కళాశాల కోఆర్డినేటర్ గూడూరు నాగిరెడ్డి సీఎస్ఆర్ స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి వారిని కళాశాల జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, రాధారాణి, సమైక్య తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావును సత్కరిస్తున్న రమేష్‌రెడ్డి, నాగిరెడ్డి

గొయ్యిలో చెట్టు కొమ్మలు

కొత్త రెడ్డిగూడెం నుంచి గోపాలపురం వెళ్లే రోడ్డులో ఎన్ఎస్పీ కాల్వ దగ్గరలో గొయ్యి ఏర్పడింది. దీంతో వాహన చోదకులు అందులో చెట్టు కొమ్మలు పెట్టారు. రాత్రి వేళ కొత్తగా ఈ రహదారిపై వచ్చే వారు దాన్ని గమనించకపోతే ప్రమాదాలకు గురవుతారని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

నిర్మాణంలో ఉన్న వంతెనపై నుంచి పడి యువకుడి దుర్మరణం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : నిర్మాణంలో ఉన్న వారధిపై నుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కుమ్మరికుంట్ల వద్ద సోమవారం జరిగింది. ఎ.కొండూరులోని పాత కొండూరు కాలనీకి చెందిన వెంపాటి సంజీవ కుమార్(28) విస్సన్నపేటలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ ఏజెన్సీలో రికవరీ ఏజెంటుగా పని చేస్తూ.. అక్కడే నివాసం ఉంటున్నాడు. ఆదివారం సెలవు కావడంతో తన స్వగ్రామానికి వచ్చి రాత్రి వేళ తిరిగి వెళ్తుండగా కుమ్మరికుంట్ల వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలో పడి చనిపోయాడు. సోమవారం ఉదయం వంతెన దగ్గర బైక్‌తో సహా యువకుడు పడి ఉండడాన్ని గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించి మృతుడు సంజీవ కుమార్‌గా గుర్తించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఉంది. అందరితో ఆప్యాయంగా ఉంటూ ఒక్కసారిగా దూరం కావడంతో తల్లిదండ్రులు, భార్య విలపించిన తీరు పలువురిని కలచివేసింది. మృతుని తండ్రి వెంపాటి రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎ.కొండూరు ఎస్సై మహాలక్ష్మణుడు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తిరువూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సంజీవ కుమార్ (పాతచిత్రం)

మద్యం మత్తులో వీరంగం

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : మద్యం మత్తులో కొందరు యువకులు వీరంగం సృష్టించారు. అడ్డంగా ఉన్న బండిని తీయమన్నందుకు ఓ వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. వెల్వడం గ్రామానికి చెందిన కూతాడి సురేష్ రైస్‌మిల్ లీజుకు తీసుకుని జీవనం సాగిస్తుంటాడు. ఆదివారం రాత్రి మద్యం కొనుగోలు చేసేందుకు తన ద్విచక్ర వాహనంపై మైలవరం వచ్చాడు. తిరిగి వెళ్లేటప్పుడు తన బైక్‌కు అడ్డంగా ఉన్న మరో వాహనాన్ని తీయాలని అడగడంతో దానికి సంబంధించిన ముగ్గురు, మరో కొందరితో కలిసి సురేష్‌పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. వారి నుంచి తప్పించుకున్న బాధితుడు 112 ఫోన్ చేయడంతో సీఐ కిశోర్‌బాబు సిబ్బందితో అక్కడికి వచ్చారు. సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

దుర్గమ్మకు బంగారు హారం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మ అలంకరణకు రూ.1.20లక్షల విలువ చేసే బంగారు హారాన్ని విజయవాడ సత్యనారాయణపురానికి చెందిన ఉపద్రష్ట శ్రీనివాస్ సోమవారం అందజేశారు. దాత 20.020 గ్రాముల బరువున్న హారాన్ని దుర్గమ్మ సన్నిధిలో ఉంచి పూజ చేయించారు. తర్వాత దాన్ని దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ సమక్షంలో దేవస్థానం అర్చకులకు అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

LIC 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్రాంచి మేనేజర్, సిబ్బందికి, పాలసీదారులకు శుభాకాంక్షలు
లక్కోజు శ్రీనివాసులు, LIC Advisor
Code : 35067A
67A బ్రాంచి: భవానీపురం, VJA-12.
Res: గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం (మం),
NTR జిల్లా. ✆ 94403 46295

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

✦ పట్టణంలోని వైవై నగర్‌లో డ్రైనేజీలు నిండి దుర్వాసన, దోమల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా కార్యక్రమం ద్వారా మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సమస్య పరిష్కరించారు. ✦ పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు. ఆయన స్పందించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

నూతన బ్యాంకు ప్రారంభం

జగ్గయ్యపేట (గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని పద్మావతి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కరూర్ వైశ్యా బ్యాంకును సోమవారం జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను ప్రారంభించారు.

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

వృత్తికే వన్నె తెచ్చిన ఉపాధ్యాయుడు

చందర్లపాడు, న్యూస్‌టుడే: తోటరావులపాడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన కందుల సుధాకర్ సేవలు పలువురు కొనియాడారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో సోమవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఎంఈవో శ్యాంబాబు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు వెల్లంకి సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్, సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎంఈవో శ్యాంబాబు తదితరులు

తెదేపాకు బాబూప్రసాద్ సేవలు ఎనలేనివి

విగ్రహం ఆవిష్కరణలో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, రఘురామ్

వత్సవాయి న్యూస్‌టుడే : మండలంలోని తాళ్లూరు మాజీ సర్పంచి, తెదేపా మాజీ గ్రామ అధ్యక్షుడు బొల్లా బాబూప్రసాద్ విగ్రహాన్ని సోమవారం గ్రామంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బాబూప్రసాద్ పార్టీ కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని అన్నారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ.. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని పని చేశారని కొనియాడారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రఘురామ్ మాట్లాడుతూ.. ప్రజల అభిమానం పొందిన నాయకుడు బాబూరావు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసంత నాగేశ్వరరావు, బొద్దులూరి రామారావు, వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, మల్లెల గాంధీ, రేపాల మోహన్‌రావు, తొండపు జగన్మోహన్‌రావు, చిట్టూరి రమేష్, షేక్ సోంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా.. చర్యలు శూన్యం

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే

కీసర వద్ద ఉన్న స్వర్ణ టోల్ ప్లాజా తరచూ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. గత ఏడాది టోల్ ప్లాజా వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో తల్లితో పాటు మూడు నెలల బాలుడు మరణించారు. ఐదేళ్ల టోల్ ప్లాజా వద్ద దుకాణాలు ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ, పరిస్థితిలో మార్పు లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు.

★ జాతీయ రహదారిపై పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు నిర్వహణలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్య ధోరణి.
★ అక్కడే ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలు నిలిపి ఉంచడం.

కారణాలు ఇవే...

★ టోల్ ప్లాజా కీసర గ్రామానికి ప్రధాన సెంటరులో ఉండడం. ★ కీసరకు రెండు వైపులా ఉన్న గండేపల్లి, పెండ్యాల గ్రామాలకు రాకపోకలు సాగించే వాహనాలు టోల్ ప్లాజా ద్వారా కీసరకు చేరుకోవడం. ★ మునేటి మీద నిర్మించిన వంతెనపై నుంచి ఇతర వాహనాలు రావడం.

పట్టించుకోని అధికారులు

అన్ని వైపుల నుంచి ఇష్టారీతిన వచ్చే వాహనాలు ఒక దానిని ఒకటి తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. టోల్ ప్లాజా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రమాదం సంభవించిన సమయంలో తాత్కాలిక హడావిడి చేసే అధికారులు తర్వాత భద్రతా చర్యలపై ఎటువంటి చర్యలు పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెత్త సృష్టి.. సంపద ఒట్టి

నిరుపయోగంగా సంపద తయారీ కేంద్రాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ నిధులతో గ్రామ పంచాయతీల్లో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. తెదేపా హయాంలో పల్లెల్లో పరిశుభ్రత మెరుగు పరచడం, పర్యావరణాన్ని కాపాడడం, స్వయంగా ఆదాయం సమకూర్చుకుని లబ్ధి పొందాలనే లక్ష్యంతో వీటిని నిర్మించారు. ఒక్కో పెద్ద నిర్మాణం కోసం లక్షల్లో ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించారు. కొన్ని కేంద్రాల వద్ద నీటి కోసం బోరు సౌకర్యం కూడా కల్పించారు. కానీ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా మారి అక్రమ కార్యకలాపాలకు నిలయంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి గురించి పట్టించుకోకపోవడంతో కేంద్రాల దగ్గర పిచ్చి చెట్లు, పొదలు విపరీతంగా పెరిగాయి. దీంతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు మందుబాబులు, జూద శిబిరాలకు అడ్డాలుగా మారాయి.

బలుసుపాడులో కేంద్రం వద్ద ఇలా..

కూటమి ప్రభుత్వం అయినా వీటిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించి గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ★ కొన్ని గ్రామాల్లో సేకరించిన చెత్తను కేంద్రాలకు తీసుకెళ్లకుండా రహదారుల అంచులు, చెరువుల దగ్గర ఖాళీ స్థలాల్లో పడేసి కాల్చేస్తున్నారు. దీని వల్ల రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు తీవ్ర పడుతున్నారు.

నిధుల మంజూరుకు వినతి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. గుంటూరులో మంత్రి కార్యాలయంలో సోమవారం ఆయన్ను వాసిరెడ్డి ప్రసాద్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. నందిగామలో పోస్టల్ భవనం మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం అద్దె భవనంలో ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నందిగామ-గుడిమెట్ల గ్రామాల మధ్య రహదారి విస్తరణకు సీఆర్ఎఫ్ గ్రాంట్ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి అభివృద్ధి చేస్తే 13 గ్రామాలకు రహదారి సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సౌమ్య తెలిపారు.

కేంద్రమంత్రి చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న సౌమ్య పక్కన వాసిరెడ్డి ప్రసాద్

రూ.3.90 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణానికి ప్రతిష్ఠాత్మకంగా నిలిచే ఊర చెరువు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమృత్ 2.0 పథకం కింద సుమారు రూ. 3.90 కోట్ల అంచనాతో పనులు చేపడుతున్నామని చెప్పారు. బుద్ధ విగ్రహం నుంచి కృష్ణుడి గుడి, మెయిన్ బైపాస్ రోడ్డు అలుగు మీదుగా ఆంజనేయస్వామి ఆలయం వరకు అనుసంధానం అయ్యేలా వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. పూర్తి రౌండ్ సుమారు. 3.25 కిలోమీటర్ల మేర ఉండేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. రాఘవేంద్ర మాట్లాడుతూ.. ఊర చెరువు అభివృద్ధి ప్రాజెక్టు జగ్గయ్యపేట మున్సిపాలిటీకి ప్రత్యేకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, మేఘా ఇన్‌ఫ్రా ఇంజినీర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి న్యూస్‌టుడే : స్థానిక చర్చిలో వత్సవాయికి చెందిన మాదాసు ప్రభుదాసు స్వప్న దంపతుల కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పెద్ది రామారావు, చెన్నా బాలకృష్ణ, ఖాసీం, లతీఫ్ బాష పాల్గొన్నారు.

మూడు దశాబ్దాలుగా సేవలు అభినందనీయం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో అంగన్‌వాడీ కార్యకర్తగా ముంద్ర సువర్చల సంపూర్ణంగా సేవలందించారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. స్థానిక హరి గార్డెన్స్‌లో సోమవారం సువర్చల ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించి జ్ఞాపిక అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా చిన్నారుల సంరక్షణ, విద్యా బోధన, పోషణలో అంకితభావంతో పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోలు లక్ష్మీభార్గవి, సత్యవతి, ఏసీడీపీవో సరళ, తిరుపతమ్మ ఆలయ మాజీ ఛైర్మన్లు వాసిరెడ్డి బెనర్జీ, కాకాని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు, తెదేపా నాయకులు గజ్జి కృష్ణమూర్తి, ముండ్లపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

మహిళతో మాట్లాడుతున్న ఆర్డీవో అనిల్‌కుమార్

నందిగామ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్డీవో అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులతో వారి సమస్యల గురించి మాట్లాడారు. వీటిపై సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 17 మంది అర్జీలు వచ్చాయి. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.. ఒక్కసారి దరఖాస్తు చేశాక మళ్లీ ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే పని లేకుండా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోళ్లమూడి శివాలయంలో సోమవారం సంకట హర చతుర్థి పూజలు నిర్వహించారు. గణపతికి, శంభులింగేశ్వరస్వామి మూలమూర్తులకు పంచామృతాభిషేకం చేశారు. ✦ నందిగామ పాతబస్టాండ్‌లో సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయకుడికి పంచామృతాభిషేకం, గరికతో సహస్రనామార్చన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు.

లెక్కింపు పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్, ఛైర్మన్, ఈవో

కుంకుమార్చనలో మహిళలు

సత్యమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.16.77 లక్షలు

అంబారుపేట(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేట సత్యమ్మ తల్లి హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. దేవాలయ ఈవో సీతారావమ్మ, దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కల్యాణ్, ఆలయ ఛైర్మన్ మంచాల మాధవ్ సమక్షంలో దుర్గా శివసాయి సేవా సమితి సభ్యులు కానుకలను లెక్కించారు. 138 రోజులకు రూ. 16,77,350 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సాయి అయ్యప్ప దేవాలయ ఆవరణలో లక్ష్మీగణపతికి సోమవారం సంకట హర చతుర్థిని పురస్కరించుకుని పంచామృతాభిషేకం చేశారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పిచ్చి మొక్కల మధ్య రైతు సేవా కేంద్రం

మండలంలోని ఇందుగుపల్లి రైతు సేవ కేంద్రం పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉండడంతో రైతులకు ఇబ్బందికరంగా మారింది. అదే సేవ కేంద్రంలో పశువులకు వైద్యం కూడా చేస్తుంటారు. ప్రతి రోజూ అధికారులు కేంద్రాన్ని వస్తున్నా.. పిచ్చి మొక్కలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని శుభ్రం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వత్సవాయి

రహదారిపై కొమ్మలు తొలగించండి

వత్సవాయి మండల పరిధిలో పోలంపల్లి కంభంపాడు ప్రధాన రహదారి కోతకు గురి కావడంతో వాహనదారులు భయంతో రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రహదారి ద్వారా ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కంప చెట్లు ఉండడంతో రహదారి కనిపించడం లేదని.. ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిని ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, వత్సవాయి

తోట రక్షించేందుకు ప్రయత్నాలు

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడ్డ వర్షాభావం రైతులను వెంటాడుతూనే ఉంది. వర్షాభావంతో మాగల్లుకు చెందిన ఓ రైతు 12 ఎకరాల్లో సుబాబుల్ మొక్కలు నాటించారు. సరైన వర్షాల్లేక మొక్కల్లో ఎదుగుదల లేదు. చేసేది లేక ట్యాంకర్లతో నీటిని తెప్పించి మహిళా కూలీలతో మొక్కలకు పోయిస్తున్నారు. దీంతో అదనపు ఖర్చు తప్పడం లేదని.. 12 ఎకరాలకు అయిదు ట్యాంకర్ల నీరు పడుతున్నాయని రైతు వాపోయారు. – న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

విజేతలకు బహుమతుల అందజేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని చిల్లకల్లు జిల్లా ఉన్నత పాఠశాలలో గత 3 రోజులుగా పీడీ గంటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హాజరై బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఎంతో ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC
ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ.. గత 70 సం॥లుగా "మీ భవిష్యత్తు మా బాధ్యత" అనే నినాదంతో ముందుకుపోతున్న LIC of India
నా పాలసీదారులందరికీ నా హృదయపూర్వక 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"బీమా చేయండి.. ధీమాగా ఉండండి"
"మీ భవిష్యత్తు మా బాధ్యత"
పులిపాటి శ్రీనివాస్
LIC ఏజెంట్, ఛైర్మన్ క్లబ్ మెంబర్ MDRT
D.No. 19-80, శ్రీరామా నివాస్, మహాలక్ష్మి అమ్మవారి గుడి ప్రక్క వీధి, నందిగామ. Cell: 98491 94698, 96666 98698

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎస్సై అర్జున్ తదితరులు

ఇరువర్గాలకు సూచనలిస్తున్న సీఐ వైవీఎల్ నాయుడు

అవగాహనతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అవగాహన ఉంటే వాటి బారిన పడకుండా ఉండొచ్చని స్థానిక ఎస్సై అర్జున్ తెలిపారు. సోమవారం ప్రజలకు మునేరు సమీపంలో ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఏదో రూపంలో అక్రమంగా డబ్బు కాజేసేందుకు ప్రయత్నిస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 సామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి: స్థానిక ఎన్నికల నేపథ్యంలో సున్నితమైన గ్రామాల్లో శాంతిభద్రతలను అదుపు ఉంచడానికి గస్తీ నిర్వహిస్తున్నామని ఎస్సై ఉమామహేశ్వరావు తెలిపారు. సోమవారం మండలంలోని డబ్బాకుపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు అందరూ సహకరించాలి

వీరులపాడు: గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని నందిగామ రూరల్ సీఐ వై.వి.ఎల్ నాయుడు కోరారు. 'పల్లెనిద్ర' కార్యక్రమంలో భాగంగా నరసింహారావుపాలెంలో పలు కేసుల్లో బైండోవర్ ఉన్న వర్గాలతో వీరులపాడు పోలీస్ స్టేషన్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, వినాయకచవితి, దసరా ఉత్సవాలు గ్రామాల్లో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి అభిమన్యు, సిబ్బంది, నరసింహారావు పాలెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం

మాట్లాడుతున్న ఛైర్మన్ రాఘవేంద్ర

కౌన్సిలర్ల వాదనలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 2014 తెదేపా ప్రభుత్వంలో మంజూరు చేసిన టిడ్కో గృహాలను ఈనెల 15న కొంతమందికి మాత్రమే గృహాలను పూర్తి చేయకుండా, మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా గృహాలు పంపిణీ చేశారని వైకాపా కౌన్సిలర్ వట్టెం మనోహర్ విమర్శించారు. దీనిపై తెదేపా కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, తుమ్మల ప్రభాకర్, నకిరికంటి వెంకట్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందిస్తే వైకాపా ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదన్నారు. వైకాపా 5ఏళ్ల పాలనలో టిడ్కో గృహాలను గాలికి వదిలేశారని పేర్కొన్నారు. 5 ఏళ్లు కాలయాపన చేశారని విమర్శించారు. దీనికి ఛైర్మన్ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో వారు సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి కౌన్సిలర్లు కొలగాని రాము, గింజుపల్లి వెంకటరావు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై సుమారు రూ.6 కోట్లు ఖర్చు చేస్తున్న నాణ్యత లేకుండా వేస్తున్నారని చెప్పారు. దీనికి ఛైర్మన్ ఆర్‌అండ్‌బీ అధికారులతో కౌన్సిలర్లు కలిసి మాట్లాడాలన్నారు. వర్క్ ఆర్డర్ తీసుకుని పనులు చేయని నేపథ్యంలో 42 పనులు రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానించింది.

70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC
ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ.. గత 70 సం॥లుగా మీ భవిష్యత్తు మా బాధ్యత అనే నినాదంతో ముందుకు పోతున్న LIC of INDIA
నా పాలసీదారులందరికీ నా హృదయపూర్వక 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"బీమా చేయండి.. ధీమగా ఉండండి"
మీ భవిష్యత్తు మా బాధ్యత
చింతోటి శ్రీనివాసరావు
LIC ఏజెంట్, చందర్లపాడు. సెల్: 99084 60422
8th Time MDRT (USA) Member

70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC
ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ.. గత 70 సం॥లుగా మీ భవిష్యత్తు మా బాధ్యత అనే నినాదంతో ముందుకు పోతున్న LIC of INDIA
నా పాలసీ దారులందరికీ నా హృదయపూర్వక 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"బీమా చేయండి.. ధీమగా ఉండండి"
మీ భవిష్యత్తు మా బాధ్యత
సూర్యదేవర చలమయ్య
LIC ఏజెంట్
Cell: 98494 09738

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అనుమంచిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంపై చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు తెలంగాణలోని కోదాడకు చెందిన దర్శనం రామారావు గత 29న సాయంత్రం 3 గంటల సమయంలో వ్యక్తిగత పనుల నిమిత్తం కోదాడ నుంచి జగ్గయ్యపేటకు ఆటోలో వస్తున్నారు. ఆ సమయంలో వాహన చోదకుడు ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో రామారావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సోమవారం క్షతగాత్రుడి భార్య తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని చిల్లకల్లు పోలీసులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మందులు అందిస్తున్న నాయకులు

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జన సైనికుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పరిధి జుజ్జూరులో సోమవారం నిర్వహించిన శిబిరంలో సుమారు 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పసుపులేటి వరకుమార్, డీసీ ఛైర్మన్ కాపా రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేటలో సోమవారం 104 సంచార వాహనం ద్వారా రోగులకు ఉచిత వైద్యసేవలు అందించారు. లింగాలపాడు పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీనిస్సీ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ క్లినిక్ సీహెచ్‌వో దివ్యాంజలి, ఏఎన్ఎం సైదమ్మ, ఆశా కార్యకర్తలు వనజ, నాగమణి, డీఈవో దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

'టెట్ రద్దు చేయాలి'

జగ్గయ్యపేట గ్రామీణం: జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల శాఖల ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జగ్గయ్యపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగ్గయ్యపేటలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్‌కు, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు వినతిపత్రం అందించారు.

'కర్మాగారం ఏర్పాటు చేయొద్దు'

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే శ్రీ సాయిరామ లైఫ్ సైన్సెస్ కర్మాగారం ఏర్పాటును వ్యతిరేకిస్తూ సోమవారం షేర్‌మహమ్మద్‌పేటలో సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సీపీఎం సీనియర్ నాయకుడు దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కర్మాగారం ఏర్పాటు చేస్తే గ్రామంలో అనేక రకాల వ్యాధులు సంభవించడంతో పాటు భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతాయని తెలిపారు.

సాహితీ రంగానికి ఎనలేని సేవలు

నందిగామ: అభ్యుదయ కవి ఆరుద్ర జయంతి వేడుకలను స్థానిక గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్మీలో ఉద్యోగం మానేసిన తర్వాత ఆనందవాణి పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించారని చెప్పారు. సాహితీ రంగానికి ఎనలేని సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. గ్రంథాలయ పాలకులు చిరుమామిళ్ల రామారావు, లక్ష్మణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

జగ్గయ్యపేట గ్రామీణం: విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం పట్టణంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రమీల తెలిపారు. 11 కేవీ శాంతి నగర్ ఫీడర్, విజ్ఞాన్‌నగర్, మైహోమ్ రోడ్డు, కనపర్తి నగర్, డాలర్స్ కాలనీ, ఎస్ఎస్‌పీ కాలనీ, కోర్టు, పుట్టబజార్, శాంతి నగర్, విష్ణుప్రియ నగర్ ప్రాంతాలకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు.

70 సంవత్సరాల భరోసా.. భద్రత.. భవిష్యత్‌కి ఆశ్రయం
శుభాకాంక్షలు
LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
70 Years of Trust | Millions of Smiles Infinite Commitment
70TH ANNIVERSARY
70 ఏళ్ల విశ్వాసం.. కోట్లాది కుటుంబాల సంకల్పం
జీవిత భద్రత ఆరోగ్య రక్షణ ఆర్థిక భద్రత భవిష్యత్‌కు భరోసా
మీ కలలు.. మా భరోసా.. జీవితాంతం తోడుగా
LIFE INSURANCE HEALTH INSURANCE MOTOR INSURANCE HOME INSURANCE TRAVEL INSURANCE PET INSURANCE
"గత 70 సంవత్సరాలుగా LIC కోట్ల కుటుంబాలకు భరోసాగా నిలిచింది. ముందుకూ మీ జీవిత ప్రయాణంలో అండగా ఉంటుంది. - మీ నమ్మకం.. మా బాధ్యత
20+ YEARS OF TRUST
RAMIREDDY SRIDHAR
Senior Insurance Advisor
20+ YEARS OF TRUST
98490 61917 rsridharlic@gmail.com At your Service Always
Thank you for your Trust. We will keep Protecting your Future.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

గవర్నర్‌పేట-1 డిపో మేనేజర్‌కు సన్మానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, గవర్నర్‌పేట డిపో-1 మేనేజర్ బసవయ్య పదవీ విరమణ సందర్భంగా ఆయన నివాసంలో ఏపీపీటీడీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సోమవారం సత్కరించారు. సుదీర్ఘకాలం ఆర్టీసీకి అమూల్య సేవలు అందించిన వ్యక్తిగా ఏపీపీటీడీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కృష్ణ, జానకిరామ్, శ్రీనివాసరావు, భరత్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బసవయ్యను సత్కరిస్తున్న శేషగిరిరావు తదితరులు

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వినతి

విద్యాధరపురం: ఆంధ్రప్రదేశ్ రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రజకనాయకులు ప్రదర్శనగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు ఆదేశాల మేరకు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ వారు వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, రమాదేవి, జిల్లా నాయకులు మురళి, అప్పారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? కొత్తపేట గణపతిరావు రోడ్డు ప్రధాన రహదారి పక్కనే కాలువలో పూడిక పేరుకుంది. - **కమలేష్, స్థానికుడు** ✔ కాలువలో పూడిక తీయిస్తాం. - **అన్నపూర్ణ, ఏఎంహెచ్‌వో, సర్కిల్-2**

? భవానీపురం శివాలయం వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **సోమేశ్వరరావు, స్థానికుడు** ✔ వాటిని సిబ్బందితో పట్టించేలా చర్యలు చేపడతాం. - **హరీష్, వెటర్నరీ విభాగం అధికారి**

స్పందన: ✦ కేదారేశ్వరపేట అంబేడ్కర్ విగ్రహం ప్రాంతంలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించారు. ✦ కొత్తపేట కుమ్మరివీధులు ప్రాంతంలో చెత్తను రోడ్డుపై పారబోస్తున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

దళారులను నమ్మి మోసపోవద్దు

న్యూస్‌టుడే, భవానీపురం

పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజల రెవెన్యూ శాఖకు సంబంధించి ఎదుర్కొనే ఇబ్బందులను, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని పశ్చిమ తహసీల్దారు షేక్. ఇస్మాయిల్ పేర్కొన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. 'ఈనాడు' మీతోడు ఆధ్వర్యంలో పశ్చిమ తహసీల్దారు షేక్.ఇస్మాయిల్‌తో సోమవారం ఫోన్ ఇన్ కార్యక్రమం భవానీపురంలోని తహసీల్దారు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తహసీల్దారు దృష్టికి తీసుకుని వెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఫోన్‌లో మాట్లాడుతున్న ఇస్మాయిల్ (పశ్చిమ తహసీల్దారు)

? కేఎల్‌రావునగర్‌లో నివాసం ఉంటాను. కొన్నాళ్ల క్రితం నా భార్య చనిపోయారు. ఆమె పేరుతో బంగారు ఆభరణాలు బ్యాంక్‌లో పెట్టి రుణం తీసుకున్నాను. వాటి కోసం బ్యాంక్‌కు వెళితే కుటుంబ సభ్యుల ధ్రువపత్రం కావాలని అడిగారు. ఎఫ్‌ఎంసీ కోసం వీఆర్‌ఏను అడిగితే సరిగా స్పందించడం లేదు. - **పిల్లి సూర్యనారాయణ, కేఎల్‌రావునగర్**
✔ సంబంధిత దరఖాస్తు పత్రాలను నాకు అందిస్తే సకాలంలో ఎఫ్‌ఎంసీ అందించేలా చర్యలు తీసుకుంటాను.

? చిట్టినగర్ సొరంగం దిగువన సొంత ఇంట్లో నివాసం ఉంటాను. ఇంటి రుణం కోసం బ్యాంక్‌కు వెళితే కొండ పోరంబోకులో స్థలం ఉందని, రుణం ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. మా ఇల్లు ఏ విధమైన భూమిలో ఉందో తెలియడం లేదు. - **టి.రాంబాబు, చిట్టినగర్**
ఇస్మాయిల్: ఏ విధమైన స్థలంలో మీ ఇంటి నిర్మాణం చేపట్టారనే విషయమై సర్వేయర్‌ను పంపి సర్వే చేయిస్తాం. ప్రైవేటు భూమిలో నిర్మాణం ఉన్నట్లు తేలితే ఆ ప్రకారం ధ్రువీకరణ పత్రం అందిస్తాం. అప్పుడు రుణం పొందేందుకు వీలుంటుంది.

ఈనాడు మీతోడు

? వైకాపా ప్రభుత్వ హయాంలో నాకు సూరంపల్లి వద్ద స్థలాన్ని కేటాయిస్తున్నట్లు అధికారులు ఇంటి జాగా పట్టా ఇచ్చారు. ఇప్పుడు ఆ స్థలం ఎక్కడ ఉందో తెలియడం లేదు. స్థలాన్ని చూపిస్తే ఇంటి నిర్మాణం చేపట్టుకుంటాం. - **రామకృష్ణ, వన్‌టౌన్**

? గత ప్రభుత్వంలో కొండపల్లి వద్ద స్థలాన్ని కేటాయిస్తున్నట్లు అప్పటి అధికారులు తెలిపారు. నేటికీ ఆ స్థలాల కేటాయింపు జరగలేదు. అద్దెలకు ఉండలేకపోతున్నాం. స్థలాన్ని అప్పగిస్తే ఇంటి నిర్మాణం ప్రారంభిస్తాం. - **ప్రకాశరావు, వన్‌టౌన్**
✔ గత ప్రభుత్వంలో కేటాయించిన స్థలాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. విధివిధానాలు రావాల్సి ఉంది. అప్పుడే స్థల కేటాయింపు జరుగుతుంది.

? చిట్టినగర్, కొత్తపేట, మల్లికార్జునపేటలోని కొండ ప్రాంతాల్లో నివాసం ఉండే నిర్వాసితులకు ఇంటి పట్టాలు ఇస్తామని అధికారులు కొన్నేళ్లుగా చెబుతున్నా అమలు జరగడం లేదు. ఇంటి పట్టాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందిగా ఉంటుంది. - **నారాయణ, చిట్టినగర్**
✔ ఇంటి పట్టాల కేటాయింపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అది ఒక కొలిక్కి వస్తే నిర్ణయాన్ని త్వరలోనే అధికారికంగా తెలియజేస్తాం.

తెలుగు వెలుగుకు ఎస్వీఆర్ కృషి

ఎస్వీఆర్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్‌లో 32ఏళ్ల పాటు తెలుగు ఉపాధ్యాయుడిగా, రంగస్థలం నటుడిగా సేవలందించిన డా.ఎస్.వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాఠశాల కార్యదర్శి కేవీఎల్వీ మోహన్‌రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 31ఏళ్ల పాటు పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించడం ఆయన ఘనత అన్నారు. కోశాధికారి డా.గోళ్ల బాబా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. 12ఏళ్ల వయసులోనే రంగస్థల ప్రవేశం చేసి నంది అవార్డు అందుకోవడం విశేషమన్నారు. కేబీఎన్ కళాశాల కార్యదర్శి డా.తూనికుంట్ల శ్రీనివాస్ ఆయన బహుముఖ ప్రజ్ఞను కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావును సత్కరించారు.

మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు ఉదయభాను

పవన్‌కల్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని ఏర్పాట్లు

భవానీపురం, న్యూస్‌టుడే: ఈనెల 2వ తేదీన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని నగరంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాపురోడ్డులో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ.. పటమట ఎన్టీఆర్ సర్కిల్ నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు ద్విచక్రవాహనాలతో ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీ తెరను ఏర్పాటు చేస్తున్నామని, తెరపై పవన్‌కల్యాణ్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణపై దిశా నిర్దేశం చేస్తారని వెల్లడించారు. జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీజీఆర్‌ఎస్‌లో ప్రజలు తెలిపే సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. కాలయాపన చేయడంగానీ.. వేరొక విభాగానికి బదిలీ చేయడం లాంటివి చేయవద్దని సూచించారు. పురమిత్ర యాప్‌లో నమోదయ్యే ఫిర్యాదులపైనా దృష్టి సారించాలని కోరారు. మొత్తం 11 మంది తమ సమస్యలను తెలియజేశారు. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 4, ఇంజినీరింగ్ విభాగానికి 3, ప్రజారోగ్యం 2, రెవెన్యూ, స్పెషల్ సెల్‌కు సంబంధించి ఒక్కో సమస్య వచ్చాయి. అదనపు కమిషనర్‌లు డి.చంద్రశేఖర్, కె.శకుంతల, చీఫ్ ఇంజినీర్ సత్యకుమారి, చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

సామాజిక మాధ్యమాల ప్రకటనలతో జాగ్రత్త

భవానీపురం, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో వచ్చే మోసపూరిత ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలని భవానీపురం స్టేషన్ సీఐ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. భవానీపురం హెచ్‌బీకాలనీలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. నగదు పెట్టుబడితో అధిక వడ్డీ వస్తుందని, సొమ్ము రెట్టింపు అవుతుందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా పెట్టుబడులు పెడితే మోసం జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. చిన్న మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టించి లాభాలు ఇచ్చి ఆ తర్వాత పెద్ద మొత్తాన్ని దోచేస్తున్నారని తెలిపారు. ఎస్సైలు కిరణ్, భవానీ, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ ఉమామహేశ్వరరావు

జగన్మాతకు బంగారు హారం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మ అలంకరణకు రూ.1.20లక్షల విలువ చేసే బంగారు హారాన్ని విజయవాడ సత్యనారాయణపురానికి చెందిన ఉపద్రష్ట శ్రీనివాస్ సోమవారం అందజేశారు. దాత 20.020 గ్రాముల బరువున్న హారాన్ని దుర్గమ్మ సన్నిధిలో ఉంచి పూజ చేయించారు. తర్వాత దాన్ని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ సమక్షంలో దేవస్థానం అర్చకులకు అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం ఛైర్మన్, డిప్యూటీ ఈవో కిషోర్‌కుమార్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత శ్రీనివాస్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

విద్యాధరపురం: చనుమోలు వెంకట్రావ్ పైవంతెన సమీపంలోని పోతిన చిన్నానగర్‌లో అష్టదళగణపతి స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో కలశ స్థాపన, గణపతిస్వామి, మూషికం, అభయాంజనేయస్వామి నందీశ్వరుని విగ్రహాలకు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య రుత్వికులు ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. ఉభయ దాతలుగా జమ్ము శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, ఆనంద్ అలేఖ్య, దుర్గాప్రసాద్, భాగ్యలక్ష్మి, దుర్గారావు, జయలక్ష్మి దంపతులు పూజ చేశారు. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, విమల, ప్రకాష్, మాజీ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు

భక్తిశ్రద్ధలతో సంకట హర చతుర్థి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై యాగశాలలో సంకటహర చతుర్థి గణపతి హోమ క్రతువును రుత్వికులు సోమవారం నిర్వహించారు. చవితి తిథిని పురస్కరించుకొని భక్తులకు ఎదురయ్యే సమస్యలు తొలిగి, చేయాల్సిన పనులు నిరాటంకంగా పూర్తయ్యేందుకు దేవస్థానం ఆర్జిత సేవగా సంకట హర చతుర్థి గణపతి హోమాన్ని రుత్వికులు నిర్వహిస్తారు. హోమక్రతువులో పాల్గొన్న ఉభయ దాతలు అమ్మవారిని దర్శించి, ప్రసాదాలు స్వీకరించారు.

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

వేడుకుంటున్నాం.. వినండి సారూ..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలు కలెక్టరేట్‌కు సోమవారం వచ్చి పీజీఆర్‌ఎస్‌లో వివిధ సమస్యలపై అర్జీలు దాఖలు చేశారు. పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అందులో కొందరు తమ ఆవేదనను 'న్యూస్‌టుడే' వద్ద వెల్లడించారు.

ఆర్థికంగా నష్టపోయా.. ఆదుకోండి

విజయవాడ గ్రామీణ మండలం వేమవరంలో సర్వే నంబరు 140/1లో నాకు 1.40 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పక్క సర్వే నంబరు 139లో కొండ ఉంది. అందులో గ్రావెల్ తవ్వకానికి ఓ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. వారు బాంబులు పెట్టి కొండను పేల్చడంతో నా పొలంలోని మామిడి మొక్కలు పదికి పైగా చనిపోయాయి. ఫెన్సింగ్ రాళ్లు విరిగి పోగా, ముళ్ల తీగ దెబ్బతింది. సౌర విద్యుత్తు వ్యవస్థ పాడైంది. రూ.7 లక్షల మేర నష్టం వాటిల్లింది. పరిహారం చెల్లించాలని కంపెనీ వారిని కోరగా, ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. అధికారులు న్యాయం చేయాలని కోరాను. - **చింతా సుధాకరరావు**

పేదలం.. అద్దె కట్టలేకున్నాం

మాది రాజరాజేశ్వరిపేట. భర్త వెంకటేశ్వర్లు కూలి పనులు చేస్తుంటారు. ఇటీవల అతని కాలు విరిగింది. శస్త్రచికిత్స చేసి రాడ్ వేశారు. మాకు ముగ్గురు పిల్లలు. అద్దె ఇంట్లో ఉంటున్నాం. పేదలం కావడంతో అద్దె చెల్లించ లేకపోతున్నాం. ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను విన్నవించాను. - **దాసరి చిన్నారి**

మూత్రపిండాలు పాడయ్యాయి

మాది గుణదల. మాకు 5 ఏళ్ల పాప ఉంది. ఇన్‌ఫెక్షన్‌తో ఇటీవల ఆమె మూత్రపిండాలు పాడయ్యాయి. నడవ లేదు, మాటలు రావు. వైద్యులు పరీక్షించి 90 శాతం దివ్యాంగురాలని ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. పాపను తల్లి దగ్గర ఉండి చూసుకోవాల్సి వస్తోంది. దివ్యాంగ పింఛను ఇప్పించాలని కలెక్టరేట్‌లో విన్నవించాను. - **చింతిరాల చక్రబాబు**

గతంలో విన్నవించినా..

రైతు సేవా కేంద్రంలో ఇటీవల 476 టిక్కీల రబీ ధాన్యాన్ని విక్రయించాను. అధికారులు లెక్కించి 428 టిక్కీలని తేల్చారు. 48 టిక్కీలు తగ్గాయి. ఆర్థికంగా నష్టం వాటిల్లింది. న్యాయం చేయాలని గతంలో అధికారులను కోరాను. సమస్య పరిష్కారం కాలేదు. రెడ్డిగూడెం మండలం రంగాపురం నుంచి మరో సారి వచ్చి విన్నవించాను. - **జి.నాగరాజు**

దుర్గమ్మను అలంకరించే భాగ్యం.. పూర్వజన్మ సుకృతం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మకు అలంకరణ చేసే భాగ్యం రావడం అర్చకులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ అన్నారు. మల్లికార్జున మహామండపంలో సోమవారం అర్చకులు శంకరమంచి ప్రసాద్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు, ఉద్యోగులతో కలిసి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి మహామండపంలో సత్కరించారు. ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం పాటు అమ్మవారి రూపాన్ని లక్షలాది మంది భక్తులకు ముగ్ధమనోహరంగా చూపిన ఘనత శంకరమంచి ప్రసాద్‌కు దక్కుతుందన్నారు. ఆయనస్థానంలో వచ్చిన అర్చకులు ఈ మెలకువలను నేర్చుకొని అమ్మవారిని మరింత మనోహరంగా లోకానికి చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కిషోర్‌కుమార్, ఈఈ రమాదేవి, స్థానాచార్య శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, శ్రీధర్ శర్మ, శ్రీనివాసశాస్త్రి, మల్లేశ్వరాలయ ప్రధానార్చకులు యనమండ్ర మల్లయ్యశాస్త్రి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన అర్చకులు శంకరమంచి ప్రసాద్‌ను సత్కరిస్తున్న వేదపండితులు, అర్చకులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం.. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గన్నవరం మండలం ముస్తాబాద్ వాస్తవ్యులు జి. రాఘవేంద్రప్రసాద్ రూ. లక్ష విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

చోరీకి వచ్చి.. జనం చేతికి చిక్కి..

తుమ్మపూడి (దుగ్గిరాల), న్యూస్‌టుడే: చోరీకి వచ్చిన దొంగల్ని ప్రజలు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన తుమ్మపూడిలో జరిగింది. దుగ్గిరాలలోని తెనాలి-మంగళగిరి ప్రధాన రహదారిలో తుమ్మపూడి ఆర్చి వద్ద యార్లగడ్డ భానువీరేంద్రకు చిల్లర దుకాణం ఉంది. ఆయన తలుపులు వేసుకుని రాడ్లు అడ్డం పెట్టి లోపలే పడుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు యువకులు దొంగతనానికి వచ్చి తలుపులు తీసే ప్రయత్నంలో ఉండగా శబ్దం వచ్చింది. వెంటనే వీరేంద్ర గ్రామంలోని బంధువులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చాడు. గ్రామం నుంచి వచ్చిన పలువురు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వీరు విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన వారుగా గుర్తించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

ప్రజలు పట్టుకుంది వీరినే

కుమారుడు కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం నైనవరానికి చెందిన సింహాద్రి శివాజి(23) కనిపించడం లేదని తండ్రి లక్ష్మణరావు టూటౌన్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. బిందెల కంపెనీలో పనిచేసే శివాజీ పదిరోజుల క్రితం తండ్రిని రూ.1లక్ష అడిగాడు. తండ్రి తన వద్ద ఉన్న రూ.30వేలు ఇచ్చాడు. మిగతా డబ్బులు కొద్దిరోజుల్లో ఇస్తానని చెప్పినా వినిపించుకోకుండా ఆదివారం రాత్రి 8గంటలకు ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల విచారించిన అనంతరం తండ్రి లక్ష్మణరావు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అప్పుల బాధ కారణంగానే ఇల్లు వదిలి వెళ్లాడని పోలీసులు భావిస్తున్నారు.

సంచార జాతులకు సామాజిక న్యాయం చేయాలి

భవానీపురం, న్యూస్‌టుడే: సంచార, అర్ధ సంచార, విముక్త జాతులకు రాజ్యాంగ ఫలాలు పూర్తి స్థాయిలో అందేలా ప్రత్యేక విధానం రూపొందించి సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల దినోత్సవాన్ని విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకా వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నా సంచార జాతులకు మాత్రం అందడం లేదని పేర్కొన్నారు. ఆయా జాతులపై సమగ్ర మదింపు, స్పష్టమైన వర్గీకరణ లేకపోవడం వల్ల అనేక తరాలు నష్టపోయాయని వెల్లడించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం పదేళ్లుగా ఆయా జాతుల సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లుగా తెలిపారు. ఆ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి కమిషన్లు, కమిటీలను నియమించి నివేదికలను రూపొందించినట్లుగా వెల్లడించారు. విజయవాడలో చర్చించిన అంశాలను క్రోడీకరించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఎంపీ పాకా సత్యనారాయణ హరిదాసు వేషధారణలో బియ్యం స్వీకరించారు. కార్యక్రమంలో భాజపా సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హరిదాసు వేషధారణలో బియ్యం స్వీకరిస్తున్న రాజ్యసభ సభ్యుడు సత్యనారాయణ

ప్రజలకు మెరుగైన వైద్యం

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెదేపా 43వ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి చికిత్స నిమిత్తం పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి సహకారంతో ఎల్‌ఓసీ పత్రాలు మంజూరయ్యాయి. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్ వద్ద నివాసం ఉండే శీలం రేఖ గర్భాశయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆమెకు చికిత్స నిమిత్తం రూ.4.94లక్షల ఎల్‌ఓసీని ప్రభుత్వం మంజూరు చేసింది. 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లో ఉంటున్న షేక్.నజీర్‌బాషా నరాల సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. అతడికి చికిత్స నిమిత్తం రూ.5.83లక్షలు మంజూరైంది. ఆ పత్రాలను భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం అందజేశారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందిస్తున్న రాంబాబు, నాయకులు

ఆధునిక వాహనాలు వినియోగించాలి

భవానీపురం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో ఆధునిక వాహనాలు, యంత్రాలు వినియోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని కె.టి.రోడ్డు, ఎర్రకట్ట, వన్‌టౌన్, పాలఫ్యాక్టరీ, సీవీఆర్ పైవంతెన, జక్కంపూడికాలనీ, తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యంత్రాలు వాడటం ద్వారా పారిశుద్ధ్య పనులు వేగంగా, సమర్థంగా నిర్వహించవచ్చని తెలిపారు. కార్మికుల శ్రమను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఆయా వాహనాలు, యంత్రాలు నిరంతరం వినియోగంలో ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. వాహనాలు మరమ్మతులకు గురైతే వెంటనే తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వన్‌టౌన్‌లోని గాంధీ మహిళా కళాశాల సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. జోనల్ కమిషనర్ ఎన్.శ్రీనివాస్, డీసీపీ చంద్రబోస్, ఈఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న ధ్యానచంద్ర

బకాయిలు విడుదల చేయాలి..

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నమ్మకద్రోహం చేస్తుందని ఆరోపిస్తూ పలువురు ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని వైకాపా నాయకుడు పోతిన వెంకటమహేష్ సోమవారం ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.10 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేసి ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.

సినిమాలు

హై, చిరంజీవి: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **టాక్సిక్(తెలుగు):** జీ-3(రాజ్, యువరాజ్), శైలజ, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **ఇరుముడి:** జీ-3(రాజ్, యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్ర్కీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **ఫైట్ మహా:** అప్సర(గవర్నరుపేట) **రెడ్ బ్యాగ్:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రామ్ సినిమాస్(గుణదల), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **అమీర్ లోగ్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నరుపేట) రామ్ సినిమాస్(గుణదల), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **హుషారుపిట్టలు:** జీ-3(రాజ్, యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్ర్కీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

అంతిమయాత్ర

శ్రీ ఉన్నం వెంకట సత్యనారాయణ (బాబు) గారు
S/o. సూరి మేస్త్రి గారు, SVS ట్రావెల్స్
ది. 31-8-2026 సోమవారం రాత్రి పరమపదించినారు. అంతిమయాత్ర 1-9-2026 మంగళవారం మధ్యాహ్నం 1 గం॥లకు ర్యూస్ రెసిడెన్సీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, రోడ్ నెం.1, విజయవాడ నుండి బయలుదేరును. శోకతప్త హృదయాలతో..

కుటుంబ సభ్యులు

✆ 98492 35932

(c) eenadu

విజయవాడ మధ్య

5న ఆయుర్వేద మందుల ఉచిత పంపిణీ

ఎన్టీఆర్ కలెక్టరేట్: గాంధీనగర్ తాలూకా ఆవరణలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో, 5వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కీళ్లు, మోకాళ్ల నొప్పులకు ఉచితంగా ఆయుర్వేద మందులు ఇవ్వనున్నట్లు జిల్లా పింఛనుదారుల సంఘం ప్రధాన కార్యదర్శి బి.విష్ణువర్ధనరావు తెలిపారు. అదే రోజున జిల్లా సంఘం అధ్యక్షుడు జి.నారాయణరావు అధ్యక్షతన జరిగే సమావేశంలో గాంధీనగర్ ఎస్బీఐ చీఫ్ మేనేజర్ పి.జగదీశ్ హాజరై బ్యాంకు సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

ప్రజా ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్‌లో ప్రజలు తెలిపే సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. కాలయాపన చేయడంగానీ.. వేరొక విభాగానికి బదిలీ చేయడం లాంటివి చేయవద్దని సూచించారు. పురమిత్ర యాప్‌లో నమోదయ్యే ఫిర్యాదులపైనా దృష్టి సారించాలని కోరారు. మొత్తం 11 మంది తమ సమస్యలను తెలియజేశారు. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 4, ఇంజినీరింగ్ విభాగానికి 3, ప్రజారోగ్యం 2, రెవెన్యూ, స్పెషల్ సెల్‌కు సంబంధించి ఒక్కో సమస్య వచ్చాయి. అదనపు కమిషనర్లు డి.చంద్రశేఖర్, కె.శకుంతల, చీఫ్ ఇంజినీర్ సత్యకుమారి, చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

పాయకాపురం-90631 44761, అజిత్‌సింగ్‌నగర్-96035 55856

స్పందన: కృష్ణా హోటల్ సెంటర్ ప్రాంతంలో రోడ్డుపై యూజీడీ పొంగిపొర్లుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో యూజీడీని శుభ్రం చేయించారు.

★ సింగ్‌నగర్ ప్రభుత్వ గృహాల ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన వెటర్నరీ అధికారులు వాటిని పట్టించి తరలించారు.

? వాంబే కాలనీ పీహెచ్‌సీ వెనుక ప్రాంతంలో రోడ్డుపై మురుగు పారుతోంది. **- రాజు, స్థానికుడు**

✔ సిబ్బందితో వాటిని పట్టించేందుకు చర్యలు చేపడతాం **- అన్నపూర్ణ, ఏఎంవోహెచ్, సర్కిల్-2**

? పాయకాపురం రైతుబజార్ వెనుక వీధి కాలువలో పూడిక తీయక దుర్వాసన వస్తోంది. **- యోగీశ్వర్, స్థానికుడు**

✔ కాలువలో పూడిక తీయించేందుకు చర్యలు చేపడతాం. **- రాంబాబు, స్థానిక శానిటరీ అధికారి**

– పాయకాపురం, న్యూస్‌టుడే

ఆలకించండి.. ఆదుకోండి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలు కలెక్టరేట్‌కు సోమవారం వచ్చి పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై అర్జీలు దాఖలు చేశారు. పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అందులో కొందరు తమ ఆవేదనను 'న్యూస్‌టుడే' వద్ద వెల్లడించారు.

ఆర్థికంగా నష్టపోయా.. న్యాయం చేయండి

విజయవాడ గ్రామీణ మండలం వేమవరంలో సర్వే నంబరు 140/1లో నాకు 1.40 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పక్క సర్వే నంబరు 139లో కొండ ఉంది. అందులో గ్రావెల్ తవ్వకానికి ఓ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. వారు బాంబులు పెట్టి కొండను పేల్చడంతో నా పొలంలోని మామిడి మొక్కలు పదికి పైగా చనిపోయాయి. ఫెన్సింగ్ రాళ్లు విరిగి పోగా, ముళ్ల తీగ దెబ్బతింది. సౌర విద్యుత్తు వ్యవస్థ పాడైంది. రూ.7 లక్షల మేర నష్టం వాటిల్లింది. పరిహారం చెల్లించాలని కంపెనీ వారిని కోరగా, ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. అధికారులు న్యాయం చేయాలని కోరాను. **- చింతా సుధాకరరావు**

పేదలం.. అద్దె కట్టలేకున్నాం

మాది రాజరాజేశ్వరిపేట. భర్త వెంకటేశ్వర్లు కూలి పనులు చేస్తుంటారు. ఇటీవల అతని కాలు విరిగింది. శస్త్రచికిత్స చేసి రాడ్ వేశారు. మాకు ముగ్గురు పిల్లలు. అద్దె ఇంట్లో ఉంటున్నాం. పేదలం కావడంతో అద్దె చెల్లించ లేకపోతున్నాం. ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను విన్నవించాను. **- దాసరి చిన్నారి**

మూత్రపిండాలు పాడయ్యాయి

మాది గుణదల. మాకు 5 ఏళ్ల పాప ఉంది. ఇన్‌ఫెక్షన్‌తో ఇటీవల ఆమె మూత్రపిండాలు పాడయ్యాయి. నడవ లేదు, మాటలు రావు. వైద్యులు పరీక్షించి 90 శాతం దివ్యాంగురాలని ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. పాపను తల్లి దగ్గర ఉండి చూసుకోవాల్సి వస్తోంది. దివ్యాంగ పింఛను ఇప్పించాలని కలెక్టరేట్‌లో విన్నవించాను. **- చింతిరాల చక్రబాబు**

గతంలో విన్నవించినా..

రైతు సేవా కేంద్రంలో ఇటీవల 476 టిక్కీల రబీ ధాన్యాన్ని విక్రయించాను. అధికారులు లెక్కించి 428 టిక్కీలని తేల్చారు. 48 టిక్కీలు తగ్గాయి. ఆర్థికంగా నష్టం వాటిల్లింది. న్యాయం చేయాలని గతంలో అధికారులను కోరాను. సమస్య పరిష్కారం కాలేదు. రెడ్డిగూడెం మండలం రంగాపురం నుంచి మరో సారి వచ్చి విన్నవించాను. **- జి.నాగరాజు**

'రాహుల్‌పై కేసు నమోదు దారుణం'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం భాజపా దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం ఆంధ్రరత్న భవన్ నుంచి లెనిన్‌కూడలి వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అక్కడ ధర్నా చేశారు. నాయకులు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు మాట్లాడారు. దళితులను అవమానించే భాజపా నేతలు.. నేడు వారినే అడ్డం పెట్టుకుని రాహుల్‌గాంధీపై కేసు పెట్టడం దారుణమని అన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయడమంటే భాజపా, మోదీ, అమిత్‌షాలకు ఎందుకంత కడుపుమంట అని ప్రశ్నించారు. నాయకులు వేముల శ్రీనివాస్, మీసాల రాజేశ్వరరావు, అన్సారీ, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపండి

ఉద్యోగ విరమణ చేసిన వారితో డీసీపీ కె.జి.వి.సరిత, అధికారులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పని చేసి ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి సోమవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. మొత్తం 13 మంది ఉద్యోగ విరమణ చేయగా. వారికి డీసీపీ కె.జి.వి.సరిత శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఐ.వి.ఆర్.నాగవర్ధన్, జె.జ్ఞానదేవ్, ఎస్.సాయిబాబా, పి.ఎస్.ఎస్.రెడ్డి, ఎం.శ్రీనివాసప్రసాద్, ఎం.శ్రీధర్, జి.ఎస్.ఎన్.మూర్తి, బి.ప్రసాద్, సిహెచ్.శివాజీ, బి.ఎన్.వి.కె.డి.ప్రసాద్, ఎస్.పాండురంగయ్య, కె.లక్ష్మీనారాయణ, పి.రమణ ఉద్యోగ విరమణ చేశారు. సీపీ రాజశేఖరబాబు పలు సూచనలు చేశారు. విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. ఉద్యోగ విరమణ ద్వారా వచ్చిన ఆర్థిక ప్రయోజనాలకు కుటుంబ సభ్యులకు మాత్రమే ఉపయోగపడేలా చూడాలని కోరారు. ఏసీపీ ప్రేమ్‌కుమార్, ఆర్ఐలు శ్రీనివాసరావు, సుధాకర్‌రెడ్డి, ఎం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పరీక్ష చేయించుకుంటున్న రవితేజ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ఉజ్వల భవిత ఫౌండేషన్, అను ఒమేగా హాస్పిటల్ సంయుక్త నిర్వహణలో సోమవారం 60వ డివిజన్ డిస్నీలాండ్ సమీపంలోని నిత్య సువార్త ప్రార్థనా మందిరంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తెదేపా నాయకుడు బొండా రవితేజ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసుపత్రులు కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. నరాలు, కీళ్లు, ఎముకలు, మెదడు, గుండె వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, ఎకో పరీక్షలతో పాటు వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, ఆశాజ్యోతి దంత వైద్యశాల వైద్యులు దంత పరీక్షలు చేశారు. సుమారు 500 మంది సేవలను వినియోగించుకున్నారు. వైద్యులు, పాస్టర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పాటించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించాలని ఐఎన్‌టీయూసీ(ఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది మన్నం రాజశేఖర్ కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నగరంలోని ఎస్సీలు, మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూడకుండా... రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని, రిజర్వేషన్లు పూర్తిగా పారదర్శకంగా, చట్టబద్ధంగా జరగాలని కోరారు. ఎస్సీ, మైనారిటీ యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

సూర్యభాస్కరశర్మకు సత్కారం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ డిప్యూటీ ఈఎన్సీ ఎ.సూర్యభాస్కరశర్మ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. నగర కార్యాలయంలోని ఉద్యోగులు ఆయన్ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీడ్కోలు పలికారు. జలవనరుల శాఖ ఎన్జీవో రాష్ట్ర సహ అధ్యక్షుడు పి.రమేష్, నాయకులు హరిప్రసాద్, శ్రీనివాస్, నాగరాణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈ బాధ్యతల స్వీకరణ

రామకోటేశ్వరరావును అభినందిస్తున్న జలవనరుల శాఖ ఇంజినీర్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పులిచింతల ప్రాజెక్టు సర్కిల్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన రామకోటేశ్వరరావును, స్థానిక జలవనరుల శాఖ ఆవరణలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆ శాఖ ఇంజినీర్లు అభినందించారు. పోలవరం ప్రాజెక్టు-3 ఈఈగా ఉన్న ఆయనకు పులిచింతల ఎస్ఈగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎన్.ఎస్.పి. ఓ అండ్ ఎం డివిజన్ (నూజివీడు) ఈఈ ఎస్.శ్రీను, ఏఈఈ యార్లగడ్డ నవీన్ తదితరులు ఎస్ఈని అభినందించారు.

పథకాలు రూపొందించడం అభినందనీయం

మాట్లాడుతున్న గుప్తా

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: సామాజిక సేవ ద్వారా నాయకత్వ పదవులు పొందాలని వాసవి క్లబ్స్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. సోమవారం లోటస్ ల్యాండ్ మార్క్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన క్లబ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ సంస్థలో లేని విధంగా వాసవి కుటుంబ సంరక్షణ పథకం, వ్యాపారులకు వడ్డీలేని రుణాలు లాంటి ఎన్నో పథకాలను రూపొందించడం అభినందనీయమన్నారు. మరో అతిథి, క్లబ్ సహాయ కార్యదర్శి కొనకళ్ల సత్యకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని చెప్పారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అన్నం సాయి సునీత, ఎం.హరిప్రసాద్, అరవిందకుమార్, సూర్యప్రకాశరావు, కేశవ రామారావు, కె.సురేష్‌కుమార్, ఎం.గోపాలకృష్ణ, సాయికుమార్, వేణు, బ్రాహ్మణి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉంచితే మేలు

అవగాహన కార్యక్రమంలో సీఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రజలు డిజిటల్ సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడం ఎంతో అవసరమని సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సైబర్ హైజీన్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటీపీలు, యూపీఐ, ఏటీఎం పిన్‌లు ఎవరికీ చెప్పకూడదని, గుర్తు తెలియని లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లు క్లిక్ చేయడం, కేవైసీ పేరుతో ఫోన్‌కి వచ్చే లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఫోన్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, ఫోన్ పోతే వెంటనే సిమ్ బ్లాక్ చేసుకోవాలని చెప్పారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు.

జగన్మాతకు బంగారు హారం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మ అలంకరణకు రూ.1.20లక్షల విలువ చేసే బంగారు హారాన్ని విజయవాడ సత్యనారాయణపురానికి చెందిన ఉపద్రష్ట శ్రీనివాస్ సోమవారం అందజేశారు. దాత 20.020 గ్రాముల బరువున్న హారాన్ని దుర్గమ్మ సన్నిధిలో ఉంచి పూజ చేయించారు. తర్వాత దాన్ని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ సమక్షంలో దేవస్థానం అర్చకులకు అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు.

ఉచిత సేవలు వినియోగించుకోండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఎస్.వరలక్ష్మి కోరారు. సోమవారం జిల్లా కారాగారాన్ని ఆమె సందర్శించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి ఇర్ఫాన్, జైలర్లు ఎన్.గణేష్, సి.హెచ్.వేణు, ప్యానల్ న్యాయవాది పద్మజా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం ఒకచోట.. జాగ్రత్తలు మరోచోట

మధురానగర్, న్యూస్‌టుడే

మలుపునకు దూరంగా పెట్టిన బారికేడ్

నగరంలోని ప్రధాన రహదారుల్లో ఒకటైన బి.ఆర్.టి.ఎస్.రోడ్డులో ప్రమాదం పొంచి ఉందని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. మధురానగర్ పాత వంతెన వద్దనున్న బారికేడ్‌ను వేరే ప్రాంతానికి మార్చడంతో.. అక్కడ రోడ్డు దాటుతున్న పాదచారులు, వాహనచోదకులు.. మలుపులో దూసుకువస్తున్న వాహనాలను తప్పించుకుని వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఇక్కడ ప్రమాదాలు జరగ్గా.. అధికారులు బారికేడ్లు పెట్టి వాహనాల వేగాన్ని నియంత్రించారు. ఇప్పుడు వాటి స్థానాన్ని మార్చేశారు.

అత్యంత ప్రమాదకరం... బి.ఆర్.టి.ఎస్.రోడ్డులో మధురానగర్ పాత వంతెన వద్ద మలుపు అత్యంత ప్రమాదకరమైంది. ఇక్కడ పాత వంతెనపై నుంచి బి.ఆర్.టి.ఎస్.రోడ్డులోకి వచ్చే వాహనాలు మలుపులో దగ్గరకు వచ్చిన తరువాతే కనిపిస్తాయి. పైగా వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఒక్కోసారి వంతెనపై నుంచి ఒకేసారి వాహనాలు రోడ్డుపైకి వస్తున్నందున ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫలితంగా మలుపు వద్ద బారికేడ్ పెట్టి వాహనాల వేగాన్ని నియంత్రించారు. ప్రమాదాలు తగ్గాయి. కొద్దిరోజులుగా బారికేడ్‌ను మలుపునకు 20 అడుగుల దిగువన పెట్టారు. దీంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

పడవల రేవు వద్ద అడ్డదిడ్డంగా.. బి.ఆర్.టి.ఎస్.రోడ్డు పడవల రేవు కూడలి వద్ద వాహనాలు మూడు వైపుల నుంచి వచ్చేస్తున్నాయి. ఒక్కోసారి రాంగ్‌రూట్లో వస్తున్నందున గందరగోళం నెలకొంటోంది. ఎవరైనా అజాగ్రత్తగా దూసుకొస్తే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి పెడితే మేలని వాహనచోదకులు అంటున్నారు. నిత్యం అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వినూత్న అవగాహన.. మత్తు నివారణ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

ప్రచార రథాలు ప్రారంభించిన తరువాత విజయ చిహ్నం చూపుతున్న సీపీ రాజశేఖరబాబు తదితరులు

మాదకద్రవ్య రహిత నగరంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. అత్యాధునిక మాట్రిస్ 4టీ డ్రోన్లను రంగంలోకి దించారు. వాయిస్/లౌడ్ స్పీకర్ సదుపాయం కలిగిన డ్రోన్ల ద్వారా ప్రజలకు సమాచారం చేరవేస్తున్నారు.

ప్రజల్లోకి 'ఈగల్ ఛాలెంజ్'

డ్రగ్స్, గంజాయి అమ్మేవారి సమాచారం ఇస్తే రూ.5 వేలు, గంజాయి తాగే వారిని పట్టిస్తే రూ.1500 బహుమతిగా ఇస్తామని పోలీసులు ప్రకటించారు. ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు మాట్రిస్ 4టీ డ్రోన్లను వినియోగిస్తున్నారు. జనం ఉండే కూడళ్లు, కొండలు, కాలనీల్లో డ్రోన్లను లేపి ప్రజలకు 'ఈగల్ ఛాలెంజ్' సమాచారాన్ని స్పష్టంగా చేరవేస్తున్నారు. గంజాయి ఎవరి వద్దనైనా ఉంటే 112 లేదా 1972కు సమాచారం అందించాలని ప్రచారం చేస్తున్నారు. దీనికి సంబంధించిన డ్రోన్ ఫొటోలను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే ప్రయత్నంలో ప్రజలంతా భాగస్వాములై సమాచారాన్ని అందించాలని పోలీసులు కోరుతున్నారు.

కమిషనరేట్‌లోని అన్ని ప్రాంతాల్లో..

సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రచార రథాలు, ప్రచార గుర్రాలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. 'బ్లేడ్ బ్యాచ్', 'గంజాయి బ్యాచ్' అనే ప్రజల భయాందోళనలకు స్వస్తి పలకడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగించేందుకు ఈ వినూత్న కార్యక్రమం చేపట్టారు. సీపీ మాట్లాడుతూ వినూత్నమైన పద్ధతుల్లో ప్రచారం చేయాలన్న లక్ష్యంతో వాటిని ప్రారంభించినట్లు తెలిపారు. డిజిటల్ ఎల్ఈడీ తెరలు ఉన్న మూడు ప్రచార రథాలను వారం పాటు కమిషనరేట్‌లోని అన్ని ప్రాంతాల్లో తిప్పుతారు. ఖాకీ స్టూడియో రూపొందించిన వీడియోలను ప్రదర్శిస్తారు. గుట్టలు, కొండ ప్రాంతాల్లో ప్రచారం కోసం గుర్రాలు, మాట్రిస్ 4టీ డ్రోన్లను వినియోగిస్తారు. కార్యక్రమంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, కె.తిరుమలేశ్వర్‌రెడ్డి, కె.జి.వి.సరిత, కె.కృష్ణప్రసన్న, జి.రామకృష్ణ, ఏసీపీ దామోదర్, సీఐ గుణరాం తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలకు శ్రీకారం

పందిరి రాట వేస్తున్న నిర్వాహకులు

పాయకాపురం, న్యూస్‌టుడే: కండ్రికలో శ్రీలక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే గణపతి మహోత్సవాల పందిరి రాట కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమాలకు పలువురు సహాయ సహకారాలు అందిస్తున్నారని వెల్లడించారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

దేవతామూర్తులను ఊరేగిస్తున్న అర్చకులు

పున్నమ్మతోట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పున్నమ్మతోటలోని తితిదే కల్యాణ మండపం ప్రాంగణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయం చుట్టూ అష్ట దిక్కుల్లో బలిపీఠాల ప్రతిష్ఠ, నూతన ఆలయంలో గరుడాళ్వార్ విగ్రహ ప్రతిష్ఠ, సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వాస్తు శుద్ధి, నవకలశస్నపనం, కళావాహనం, గోదర్శనం, ఊరేగింపు తదితర కార్యక్రమాలను చేపట్టారు. భక్తులతో ఆలయం, పరిసరాలు నిండిపోయాయి. గోవింద నామస్మరణ మార్మోగింది. అన్నసమారాధన జరిగింది.

దుకాణాలపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్.. ఒకరి దుర్మరణం

పాయకాపురం, న్యూస్‌టుడే: పాయకాపురం కూడలిలో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. చిప్స్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చిరు వ్యాపారుల దుకాణాలపైకి దూసుకెళ్లింది. దుకాణాలు ధ్వంసమయ్యాయి. రోడ్డు పక్కనే నిల్చున్న పైడి శ్రీను(44) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన వీఎంసీలో స్వీపర్‌గా పని చేస్తున్నారు. అదే సమయంలో శ్రీనుతో ఉన్న రాజు(50) తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రాజు శాంతినగర్‌లో నివాసం ఉంటూ పూల వ్యాపారం చేస్తుంటారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బకాయి చెల్లించాలని దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: వ్యాపార నిమిత్తం తీసుకున్న అప్పు చెల్లించమంటూ యువకుడిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. కృష్ణలంక భ్రమరాంబపురానికి చెందిన దాసరి అజయ్‌కుమార్ లెనిన్‌కూడలిలో దుస్తుల వ్యాపారం చేస్తుంటారు. మారగాని లావణ్య రామసుబ్రహ్మణ్యం వద్ద రూ.2 లక్షలు అప్పు తీసుకుని కొంత డబ్బు జమ చేశారు. ఇంకా తనకు రూ.2 లక్షలు చెల్లించాలంటూ లావణ్య రామసుబ్రహ్మణ్యం చెబుతున్నారు. ఆ క్రమంలో ఆగస్టు 25 రాత్రి ఇందిరానాయక్‌నగర్ వద్ద అజయ్‌కుమార్ వెళుతుండగా.. రామ సుబ్రహ్మణ్యం దాడి చేశాడు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: యువకుడి మృతిపై కేసు నమోదైంది. మాచవరం రెవెన్యూ కాలనీకి చెందిన అల్లం రవితేజ (29) గ్లాస్ కటింగ్ కార్మికుడిగా పని చేస్తున్నారు. తల్లిదండ్రులు చనిపోగా.. తన ఇద్దరు సోదరులతో కలిసి పెద్దమ్మ వద్ద ఉంటున్నారు. శనివారం అర్ధరాత్రి తరువాత సూర్యారావుపేటలోని రెడ్ సర్కిల్ వద్ద రోడ్డుపై పడి ఉండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి అతని వద్ద ఆధారాల మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 108 సిబ్బంది వచ్చి చూసి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. రవితేజ సోదరుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి వచ్చి.. జనం చేతికి చిక్కి..

ప్రజలు పట్టుకుంది వీరినే

తుమ్మపూడి (దుగ్గిరాల), న్యూస్‌టుడే: చోరీకి వచ్చిన దొంగల్ని ప్రజలు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన తుమ్మపూడిలో జరిగింది. దుగ్గిరాలలోని తెనాలి-మంగళగిరి ప్రధాన రహదారిలో తుమ్మపూడి ఆర్చి వద్ద యార్లగడ్డ భానువీరేంద్రకు చిల్లర దుకాణం ఉంది. ఆయన తలుపులు వేసుకుని రాడ్లు అడ్డం పెట్టి లోపలే పడుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు యువకులు దొంగతనానికి వచ్చి తలుపులు తీసే ప్రయత్నంలో ఉండగా శబ్దం వచ్చింది. వెంటనే వీరేంద్ర గ్రామంలోని బంధువులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చాడు. గ్రామం నుంచి వచ్చిన పలువురు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వీరు విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన వారుగా గుర్తించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

ప్రజల్లోకి అభివృద్ధి.. సంక్షేమ పథకాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఐటీడీపీ, సోషల్ మీడియా శ్రేణులు చురుకుగా పని చేయాలని తెదేపా యువనేత బొండా సిద్ధార్థ కోరారు. సోమవారం బీఆర్‌టీఎస్ రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఐటీడీపీ, సోషల్‌మీడియా ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని సీట్లు గెలిచి ఎమ్మెల్యేకు బహుమతిగా అందించేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సంచార జాతులకు సామాజిక న్యాయం చేయాలి

భవానీపురం, న్యూస్‌టుడే: సంచార, అర్ధసంచార, విముక్త జాతులకు రాజ్యాంగ ఫలాలు పూర్తి స్థాయిలో అందేలా ప్రత్యేక విధానం రూపొందించి సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. సంచార, అర్ధసంచార, విముక్త జాతుల దినోత్సవాన్ని విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకా వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నా సంచార జాతులకు మాత్రం అందడం లేదని పేర్కొన్నారు. ఆయా జాతులపై సమగ్ర మదింపు, స్పష్టమైన వర్గీకరణ లేకపోవడం వల్ల అనేక తరాలు నష్టపోయాయని వెల్లడించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం పదేళ్లుగా ఆయా జాతుల సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లుగా తెలిపారు. ఆ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి కమిషన్లు, కమిటీలను నియమించి నివేదికలను రూపొందించినట్లుగా వెల్లడించారు.

చికిత్స పొందుతూ మహిళ మృత్యువాత

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాప్టిస్ట్‌పాలెంకు చెందిన మేరీ సుజాతకు ఏడు సంవత్సరాల క్రితం కె.చంద్రశేఖర్‌తో వివాహం జరిగింది. భర్త మరో వివాహం చేసుకోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె రాత్రి 12 గంటల సమయంలో వాంతులు చేసుకోగా. . కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుజాత మృతి చెందారు. తల్లి ఎలీశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబాన్ని పట్టించుకోని భర్తపై కేసు

మధురానగర్, న్యూస్‌టుడే: కుటుంబాన్ని పట్టించుకోని భర్తపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. సింగ్‌నగర్ గంగానమ్మ గుడి ప్రాంతానికి చెందిన మహిళకు కేశవతో 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కొడుకులు. కేశవ కారు డ్రైవర్‌గా పని చేస్తూ మద్యానికి అలవాటు పడ్డాడు. పిల్లలను చూడకుండా రాజమహేంద్రవరం వద్ద ఒక యువతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఏప్రిల్ 24న డ్యూటీకని చెప్పి వెళ్లి ఇప్పటికీ తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే మీ బతుకు మీరే బతకమంటూ.. గొడవ పడుతున్నట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌కౌంటర్ కేసు సెప్టెంబరు 7కు వాయిదా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: గుణదల రైల్వేట్రాక్ సమీపంలో 2002 జూన్ 8న పిల్లి దుర్గాప్రసాద్ ఎన్‌కౌంటర్ కేసు విచారణను సెప్టెంబరు 7కి వాయిదా వేశారు. ఈ కేసు విచారణ సోమవారం ఎనిమిదో ఏడీజే కోర్టులో జరిగింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసుతో సంబంధం ఉన్న వారంతా సోమవారం విచారణకు హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి ఎస్సై రత్నరాజు, కానిస్టేబుళ్లు ఆదినారాయణ, సాంబశివరావు విచారణకు హాజరయ్యారు. అనంతరం ఈ కేసు విచారణను సెప్టెంబరు 7కి వాయిదా వేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616


అంతిమయాత్ర
శ్రీ ఉన్నం వెంకట సత్యనారాయణ (బాబు) గారు
S/o. సూరి మేస్త్రి గారు, SVS ట్రావెల్స్
ది. 31-8-2026 సోమవారం రాత్రి పరమపదించినారు. అంతిమయాత్ర 1-9-2026 మంగళవారం మధ్యాహ్నం 1 గం॥లకు ఝాన్సీ రెసిడెన్సీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, రోడ్ నెం.1, విజయవాడ నుండి బయలుదేరును. శోకతప్త హృదయాలతో..
కుటుంబ సభ్యులు
✆ 98492 35932